కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శనివారం 13, డిసెంబర్ 2025 16 పేజీలు



## శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:
శుక్రవారం సభ కార్యక్రమం ద్వారా జిల్లా లో మహిళలకు తమ ఆరోగ్యం,

2 లో..

# ప్రచారానికి తెర.. ప్రలోభాలకు.. ఎర!

- ప్రతి గ్రామంలో ఓటర్లకు డబ్బులు మద్యం పంపిణీ
- వారం నుండే మొదలైన దావతులు
- సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు ఓటర్లకు 500, వెయ్యి పైననే పంపిణీ
- ప్రతి గ్రామంలో యువత వెంటనే అభ్యర్థుల ప్రదక్షిణలు
- అభ్యర్థుల గెలుపులో యువతనే కీలకం కానున్న వైనం
- పోటా పోటీ ప్రచారాలతో బంధు వర్గాలలో విభేదాలు అభ్యర్థులు
- భూములు కుదువ పెట్టి డబ్బులు అప్పులు తెచ్చి ప్రచారాలు
- ఒకరి కంటే ఒకరు ఎక్కువ హామీలు డబ్బు ఖర్చులు
- అభ్యర్థుల ఎక్కువ హామీలు డబ్బు ఖర్చులతో అయోమయంలోఓటర్లు

## ముగిసిన రెండో విడత ఎన్నికల ప్రచారం

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త
గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ ,వార్డు మెంబర్ అభ్యర్థులు వారి వారి గెలుపుకై ఎక్కువ హామీల ఇవ్వడంతో పాటు ఎక్కువ డబ్బు ఖర్చు చేయడం వారి గెలుపే ధ్యేయంగా ఒకరు కంటే ఒకరు వ్యూహాలు పన్నడం ఓటర్ల ఇండ్లలోకి అనేక మార్లు వెళ్లడం కొందరు కాళ్ళు మొక్కడంతో ఓటర్లు ఎవరికి ఓటు వేయాలని అయోమయంలో ఉన్నారు.



2 లో..





# పైన పటారం.. లోన లొటారం

- కబ్జా సాధారణమే
- పనిలో డొల్ల
- నిర్వహణ ఎవరిది...?
- నిధులు ఎవరివి...?

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త
కార్పొరేషన్ పరిధిలో జరిగినటువంటి స్మార్ట్ సిటీ పనుల్లో ఎక్కడ చూసినా డొల్లతనం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఫుట్ పాత్ ఆక్రమణలు సర్వసాధారణం కాగా,పని నిర్వహణలో అధికారుల నిర్వాహకుల నిరక్ష్యం కళ్ళముందే కనిపిస్తున్న అడిగే నాధుడు కూడా లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి...మేడిపండు చూడు అన్న చందాన స్మార్ట్ సిటీ పనులు ఎక్కడ చూసినా దాదాపు అదే విధంగా కనిపిస్తున్నాయి...ప్రజలకు తెలుసుకునే హక్కు ఉన్నా, తెలిపాల్సి న బాధ్యత అధికారులకు ఉన్నా, గుడిని గుడిలో లింగాన్ని మింగే

2 లో..




2 లో..

# గేమ్ చేంజ్....!

- నిన్నటి వరకు ఓ ఎత్తు.. ఇప్పుడు మరో ఎత్తు!
- రెండో విడత ప్రచారాలు మైకుల మోతకు బ్రేక్
- ఇక తాయిలాల పంపిణీకి రంగం సిద్ధం ?

మల్యాల, ప్రభాతవార్త
రెండవ విడత పంచాయతీ ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల ప్రచారాలకు శుక్రవారం సాయంత్రం బ్రేక్ పడింది, అభ్యర్థులు ఇంటింటా తిరిగి ఓటర్లను కోరే ప్రచారానికి, అభ్యర్థి ఎన్నికల గుర్తుతో మైకుల మోతకు సైలెన్స్ మోడ్ పడింది, దీంతో ఎన్నికలకు శనివారం ఒక్కరోజే ఉండగా, గెలుపున కోసం అభ్యర్థులు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు, నిన్నటి వరకు ప్రచారంలో మునిగి తేలి ఇప్పుడు ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి స్కెచ్ లు మొదలయ్యాయి, ప్రచార పర్వంలో

## ప్రచారానికి తెర ప్రలోభాలకు ఎర

**(మొదటి పేజీ తరువాయి..)**

జగిత్యాల జిల్లాలో మూడు విడుదల ఎన్నికల్లో నిర్వహిస్తుండగా మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా జరుగగా, రెండో విడత ఎన్నికలు ఈనెల 14 ఆదివారం, మూడో విడత ఎన్నికలు ఈనెల 17న జరగనున్నాయి. కాగా రెండో విడతలో జరుగుతున్న ఎన్నికలలో జగిత్యాల నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో నిర్వహించగా అందులో జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల అర్బన్ జగిత్యాల రూరల్ సారంగాపూర్ బీర్పూర్, రాయికల్, చొప్పదండి నియోజకవర్గం లోని మల్యాల కొడిమ్యాల మండలాలు ఉన్నాయి. ఏడు మండలాల 144 గ్రామపంచాయతీ లు ఉన్నాయి ఇందులో 8 గ్రామపంచాయతీలో ఏకగ్రీవమయ్యాయి. కాగా ఇందులో ఎనిమిది గ్రామపంచాయతీలో మొత్తం సర్పంచ్ ,వార్డు మెంబర్లు ఉప సర్పంచ్ ఏకగ్రీవం అయినాయి అందులో బీర్పూర్ మండలంలోని గుండుగూడెం జగిత్యాల రూరల్ మండలంలోని చర్లపల్లి లాగే కన్నాపూర్ , కోడిమ్యాల మండలంలోని చింతలపల్లి, రాయికల్ మండలంలోని వీరాపూర్ సారంగాపూర్ మండలంలోని వడ్డెర కాలనీ అలాగే భీమ రెడ్డి గూడెం అలాగే నాయకాపు గూడెం 8 గ్రామాలు పూర్తిస్థాయిలో ఏకగ్రీవం అయ్యాయి. అలాగే జగిత్యాల అర్బన్ మండలంలోని అంబారిపేట రాయికల్ మండలంలోని వస్తాపూర్ గ్రామాలలో సర్పంచ్ మాత్రమే ఏకగ్రీవం అయినాయి. కాగా రెండోదఫాలు నిర్వహించే గ్రామపంచాయతీ ఎన్నికలలో 134 గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థుల తో పాటు వార్డ్ మెంబర్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ ఉన్నది. వార్డు మెంబర్లలో ఒకరు ఉప సర్పంచ్ కావడం చేత ఉప సర్పంచ్ కు చెక్ పవర్ ఉండడం చేత మొదటి నుండే ఉప సర్పంచ్ కావడానికి తను గెలవడంతో పాటు ఆ ఊరిలో సగంమంది వార్డు మెంబర్లను గెలిపించుకొని ఉప సర్పంచ్ కావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే సర్పంచి తోపాటు ఉప సర్పంచ్ కూడా వారి గెలుపుకై ఎక్కువ డబ్బు ఖర్చులు పెడుతున్నారు. సర్పంచ్ అభ్యర్థులు వారి వారి గెలుపుకై అనేక వివరాలు పన్నుతూ గత వారం రోజుల నుండి మద్యం పంపిణీ తో పాటు దావతులు ఇస్తున్నారు అంతేకాకుండా వారికి నచ్చిన వ్యక్తులకు 500 నుండి 1000 రూపాయలు డబ్బులు పంపిణీ కూడా చేస్తున్నారు. ఉదయం రాత్రి వేళలో ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి అనేక హామీలు ఇవ్వడంతో పాటు మహిళా సంఘాలకు కుల సంఘాలకు నూతన భవనాలు నిర్మిస్తామని గ్రామంలో ఎలాంటి అవసరం అయినా ముందుండి పని చేస్తానని హామీలు ఇవ్వడంతో పాటు బాండ్ పేపర్లు రాసిస్తున్నారు యువతను మచ్చిక చేసుకుని వారికి అవసరమైన క్రికెట్ కిట్టులు గ్రామంలో జిమ్ములు ఏర్పాటు చేస్తామని హామీలు ఇస్తున్నారు అంతేకాకుండా పలు గ్రామాలలో ఎస్సీ రిజర్వేషన్ కాగా సర్పంచ్కు పోటీ చేసే అభ్యర్థులు మమ్మల్ని గెలిపిస్తే ఐదు సంవత్సరాల వరకు గ్రామంలో ఎలాంటి గొడవలు జరిగినా ఎస్సీ ఎస్టీ కేసులు కాకుండా చూస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తున్నారు అంతే కాకుండా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు అత్తా కోడలు తల్లి బిడ్డలు మామా అల్లుళ్లు ఇలా బంధువులు వర్గం నుండి సర్పంచి వార్డు మెంబర్లకు పోటీ చేయడంతో వారి వారి గెలుపుకై తీవ్ర ప్రచారాలు చేయడంతో ఓటర్ల వద్ద ఒకరికి మించి ఒకరు హామీలు ఇవ్వడంతో వారి బంధు వర్గాలలో విభేదాలు మొదలై ఘర్షణలు పడుతున్నారు అభ్యర్థులు వారి గెలుపుకై వ్యవసాయ భూములు ఇండ్లు కొదవ పెట్టి డబ్బులు తెచ్చుకోవడం కొందరైతే రెండు కొత్త లు మూడు, ఐదు కొత్త లకు డబ్బులు అప్పులు తెచ్చి ప్రచారాలకు ఖర్చులు పెడుతున్నారు. అభ్యర్థులు ఎన్నికలకు రెండు రోజుల ముందే వ్యూహాలు పన్నుతూ వారి వారి గెలుపుకై ఎన్ని డబ్బులు ఖర్చు అయినా గెలవాలని దానికి కి ఓటుకు వెయ్యి నుండి 5000 వరకు పంచడానికి అయినా సిద్ధంగా ఉన్నామని వారి మిత్రులకు తెలుపడంతో సర్పంచి పదవి కైవసం చేసుకోవడానికి ఎంత ప్రయత్నాలు ఎన్ని డబ్బులు ఎన్ని వ్యూహాలు పన్నుతున్నారో అర్థమవుతుంది. అభ్యర్థులు ఎన్ని హామీలు ఎంత డబ్బులు మద్యం దావతులు ఇస్తున్నప్పటికీ ఓటర్లు ఎవరికి ఓటు వేసి గెలిపిస్తా రోనాని అభ్యర్థులు అయోమయంలో ఉన్నారు.

## పైన పటారం...లోన లొటారం...

**(మొదటి పేజీ తరువాయి..)**

సొర చాపల వంటి వ్యక్తుల కనుసన్నల్లో జరిగిన అవకతవకలు బయటపడతాయా అంటూ అదే ప్రజలు చర్చించుకుంటున్నారు. విచిత్రమేమంటే గతంలో అనుకున్నట్టుగా కంటికి కబ్జాలు కనబడవు... ఇంటికి పర్మిషన్లు ఉన్నాయో వద్దు...మరి ఏం చేస్తున్నారు అధికారులు అంటే బాగా బిజీ అనే సమాధానమే వస్తుందనే చెప్పుకోవచ్చు...

**కబ్జా సాధారణమే:**

నగరవ్యాప్తంగా ముఖ్యంగా వ్యాపార కేంద్రమైన టవర్ సర్కిల్ ప్రాంతంలో ఫుట్ పాత్ దాదాపుగా కబ్జాకు గురికాగా...సాక్షాత్తు రోడ్లు భవనాల శాఖ కార్యాలయం ముందు కనీసం ఆఫీసు బోర్డు కూడా కనిపించకుండా పూర్తిగా ఆక్రమించుకొని సంవత్సరాలుగా తమ తమ వ్యాపారాలు నిర్వహిస్తున్న అధికారులు మాత్రం కబ్జాలు జరిగాయా అంటూ అడిగిన వారినే తిరిగి అడుగుతూ అసహనం వ్యక్తం చేయడం గమ నార్హం..... మంకమ్మ తోట, రాంనగర్, డాక్టర్ స్ట్రీట్, గాంధీ రోడ్ తదితర ప్రాంతాల్లో ఇప్పుడి ప్పుడే ఫుట్ పాత్ ఆక్రమణలు గురవుతున్నట్లు సమాచారం. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరుస్తారా అని విమర్శలు వినిపిస్తున్నాయి.

**పనిలో డొల్ల:**

ఇది అయితే మరీ విచిత్రం., సాక్షాత్తు జిల్లా అధికారి నివాస ప్రాంగణం ముందు ఫుట్ పాత్ చూడకుండా ఉండటమే చాలా ఉత్తమం... కనీసం సాధారణ మేస్త్రి వచ్చి పని చేసిన ఇంతకంటే బాగానే చేసేవారేమో నిర్మాణాలు. కోటాను కోట్ల రూపాయలు ఖర్చు చేసి టెండర్లు పిలిచి మరి, త్వరితగతిన పూర్తిచేసిన పనుల నిర్వహణ బాధ్యతను ఎవరు తీసుకున్నారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న...? కాంట్రాక్టర్లకే నిర్వహణ బాధ్యత ఉంటే అధికారులు ఎందుకు అడగడం లేదు...? కార్పొరేషన్ నిర్వహణ బాధ్యతను తీసుకుంటే ఎందుకు స్పందించడం లేదు...జిల్లా స్థాయి అధికారి ఇంటి ముందే ఇలా ఉంటే నగరం అంతా ఇంకెలా ఉంటుందో సామాన్య వ్యక్తులు కూడా ఆలోచించుకోవచ్చు అంటూ ప్రజలే మాట్లాడుతున్నారు...

**నిధులు ఎవరివి...?**

స్మార్ట్ సిటీ అనుకునే నగరంలో చేసిన పనులు నిజంగానే స్మార్ట్ సిటీ నిధులతో జరిగాయా లేక వేరే ఏమైనా నిధులతో జరిగాయా అనేది సామాన్యుడి మదిని తులుస్తున్న ప్రశ్న... ఎందుకంటే అధికారుల అండలేనిది కాంట్రాక్టర్లు ఇంత నాసిరకం పనులు చేస్తారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మారుమూల పల్లెలో కూడా చైతన్యం వచ్చి కాంట్రాక్టర్లను నిలదీస్తున్న ఈ కాలంలో సాక్షాత్తు నగరం నడిబొడ్డులో ఉన్న ప్రాంతాల్లోనే నాసిరకం పనులు, కబ్జాకు గురవుతున్న ప్రాంతాలతో నగర వైభవం దెబ్బతింటుందనేది కాదనలేని సత్యం... ఇప్పటికైనా కమిషనర్ నేరుగా కలగజేసుకొని సంబంధిత అధికారులను బాధ్యులుగా ప్రకటిస్తూ వారితో పూర్తిస్థాయి నాణ్యమైన పనులు చేపించాలని ప్రజలు కోరుకుంటున్నారు....

# ముక్కోటికి అన్ని ఏర్పాట్లు చేయాలి

### తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంకు విచ్చేయనున్న భక్తులు...

### వసతి, ఏర్పాట్లపై ఈనెల 15న సమీక్ష గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్

**కొత్తగూడెం, డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఈనెల 29, 30 వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా దానికి సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్



కార్యాలయంలోని తన చాంబర్లో ఈనెలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా పూర్తి సమాచారం తెలియడానికి గోడపత్రికలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించడం జరుగుతుందని అన్నారు. అలాగే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి, ఏర్పాట్లపై సోమవారం నాడు15 తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజనల్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్స వం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## గేమ్ చేంజ్,,,,!

**(మొదటి పేజీ తరువాయి..)**

బిజీగా ఉండి, ఏ వర్గం, ఎవరి ఓట్లు ఎలా కూడగట్టు కోవాలో ఇప్పటికే అంచనాకు వచ్చిన అభ్యర్థులు ఓటర్లకు నజరానా గాలం వేశారు, అనేక చోట్ల త్రిముక పోటీ ఉండడంతో ఓట్లు చీ లిపోకుండా జాగ్రత్త పడుతున్నారు, వార్డుల వారీగా కుల, మహిళా సంఘాల ఓట్లు రాబట్టుటకు పక్కా ప్లాన్ తో వారితో సమావేశమై కట్నం, కానుకలు, చందాల రూపంలో నగదు కూడా స్పాట్ లోనే పేమెంట్ చేస్తున్నట్టు తెలుస్తోంది, మల్యాల లాంటి పెద్ద గ్రామపంచాయతీలో మాత్రం ప్రతిరోజు పండగే పండగ జరుగుతుంది, గంప గుత్తగా ఓట్లను కొనుటకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు సమాచారం, ఇదిలా ఉండగా ఓటర్లకు ఇష్టమైన మద్యం, మహిళలకు ఖరీదైన చీరలు, ఇతర సామాగ్రి , వార్డు లో ముఖ్యమైన పని కోసం చందాలు ఇవ్వడం లాంటి ప్రలోభాలు మొదలయ్యాయి, తెల్లారితే (14) పోలింగ్ ఉన్నందున శుక్రవారం ప్రచారం ముగియగానే నజరానాల పంపిణీ పై నజర్ పెట్టి, మీకు ఏం కావాలో చెప్పండి అది ఇస్తాం మాకు మాత్రం ఓటేయండని ప్రలోభాలకు గురి చేస్తూ, అవసరం ఉన్నవారికి ఓటుకు నోటు, లేకుంటే మద్యం (ఇష్టమైన బ్రాండ్) డోర్ డెలివరీ , మరికొందరి కి గ్రూప్ విందులు జోరుగా సాగుతున్నాయి, ఏది ఏమైనా పంచాయతీ ఎన్నికలు పండగల మారగా, అభ్యర్థుల్లో కూడా ఖర్చు టెన్షన్,,,,, కుర్చీ టెన్షన్ ,,,,, నెలకొనగా, ఆదివారం రోజు అసలు జాతకాలు తెలుతాయాని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు

## శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన

**(మొదటి పేజీ తరువాయి..)**



పిల్లల పోషణ పట్ల అవగాహన వస్తోందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించిన శుక్రవారం సభకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాల అవగాహన మాత్రమే కాకుండా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. దీనివల్ల చాలామంది మహిళలు రక్తహీనత గురించి తెలుసుకుని అధిగమించారని అన్నారు. తమ పిల్లలు ఎంత బరువు, ఎంత ఎత్తు ఉండాలి అనే విషయం పట్ల తల్లులకు అవగాహన పెరుగుతోందన్నారు. పిల్లలకు పోషకాహారం అందజేస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షి స్తున్నారని తెలిపారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగ పిల్లలు ఉన్నట్లయితే వారిని భవిత కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టీఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబితా కుమారి, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం కౌన్సిలర్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఓబిసి రిజర్వేషన్లపై ప్రైవేట్ బిల్లుకు మద్ధతు ఇవ్వండి

**ఎన్‌డిఎ కూటమి ఎంపీలకు జాతీయ**
**బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి**
**తాడూరి శ్రీమన్నారాయణ విజ్ఞప్తి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఓబిసి రిజర్వేషన్ల సాధనలో భాగంగా బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రామచంద్ర రాజ్యసభలో ప్రవేశపెట్టిన ప్రైవేట్ బిల్లుకు మద్దతుగా ఇండియా కూటమి ఎన్‌డిఎ ఎంపీలను కలిసి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ, మనోజ్ గౌడ్, కోమటిపల్లి రాజేందర్, నర్సింగోజు శ్రీనివాస్ తెలిపారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఓబిసి రిజర్వేషన్ల సాధనలో భాగంగా శుక్రవారం న్యూఢిల్లీలో ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, ఆర్య.కృష్ణయ్య, అంబికా లక్ష్మీనారాయణ, వీర మస్తాన్రావు, వద్దిరాజు రామచంద్రరాజు, పార్థసారది, పాక సత్యనారాయణ, నాగరాజులను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో చట్టం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు



పేర్కొన్నారు. దేశ జనాభాలో 80 కోట్లపై పడగలిగిన 80 కోట్ల పైబడి ఓబిసి జనాభాకు మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయమని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఓబిసిలకు మంత్రిత్వ శాఖ ఆవశ్యకతపై పార్లమెంటు సభ్యులకు వివరించినట్లు తెలిపారు. బిసి రిజర్వేషన్ల సాధనలో 42 శాతం అమలు కాకపోవడంపై కలత చెంది సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదానాన్ని పార్లమెంటు సభ్యులకు వివరించినట్లు తెలిపారు. పార్లమెంటు సభ్యులు సహకరిస్తే దేశంలో ఓబిసి ఉద్యమం ఉధృతంగా మారి మరో సంపూర్ణ బీసీ విప్లవం రానున్నదని పార్లమెంటు సభ్యులు వివరించినట్లు తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు.

## వేములవాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పై కత్తులతో దాడి

**స్వల్ప గాయాలతో తప్పించుకున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ రోండి రాజు**
**ఆస్పత్రిలో రాజును పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయామన్న కక్షతో ఓడిపోయిన అభ్యర్థి మద్దతుదారులు వేములవాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు పై కత్తులతో దాడి చేసిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్లేశం గెలుపొందారు. వేములవాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రోండి రాజు, తన స్నేహితులతో కలిసి గ్రామంలో విజయోత్సవ ర్యాలీ అనంతరం ఇంటికి వెళ్లగా దీనిని గమనించిన ఓడిపోయిన అభ్యర్థి మద్దతు దారులైన అదే గ్రామానికి చెందిన శివ, బన్నీ కత్తులతో రాజు తలపై దాడి చేశారు. గాయాలతో బయటపడ్డ రోండి రాజును రాత్రి వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాజును ప్రభుత్వ ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సంఘటనపై వేములవాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సుద్దాల పత్తి మిల్లులో అగ్నిప్రమాదం

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త:



మండలంలోని సుద్దాల గ్రామం లో కావేరి కాటన్ మిల్లులో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మిల్లులో పత్తి నుండి విత్తనాలను వేరేచేస్తున్న క్రమంలో మిషిన్లో మంటలు చేలరేగాయి. మంటలు వ్యాపిస్తున్న తరుణంలో అప్రమత్తమైన మిల్లు సిబ్బంది మంటలను ఆర్చివేసే ప్రయత్నం చేశారు. వెంటనే వేములవాడ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా సమయానికి అక్కడికి చేరుకున్నారు. ఎగిసి పడుతున్న మంటలను చల్లార్చడంతో పెను ప్రమాదం తప్పింది. మిల్లులో పెద్దగా ఆస్థి నష్టం ఏమి జరగలేదని మిల్లు యజమానులు పేర్కొన్నారు.

## యువ జంటల హవా!..

**నిమ్మపల్లిలో విచిత్ర ఎన్నికల ఫలితాలు..**

**కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో అరుదైన విజయం**

ప్రభాత వార్త కోనరావుపేట:







కోనరావుపేట మండలం పరిధిలోని నిమ్మపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అరుదైన, ఆసక్తికరమైన విజయం నమోదైంది. ఏకంగా రెండు యువ జంటలు కలిసి గ్రామ పంచాయతీలోని నాలుగు వార్డుల్లో విజయం సాధించి,స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. ఈ రెండు జంటల్లో మానుక లావణ్య రాజు జంట 3వ, 4వ వార్డులను కైవసం చేసుకోగా. చీకటి సాహితి మధు జంట 5వ, 6వ వార్డుల్లో విజయభేరి మోగించింది. ఈ ఫలితాల్లో అత్యంత విశేషం ఏమిటంటే.. నాలుగు వార్డుల విజేతల్లోని ఆడవాళ్లు ఇద్దరూ లావణ్య, సాహితి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం. అయితే, వారి భర్తలు మానుక రాజు (4వ వార్డు), చీకటి మధు (6వ వార్డు) మాత్రం తమ ప్రత్యర్థులతో పోటీ పడి విజయం సాధించారు.స్థానిక ఎన్నికల్లో భార్యాభర్తలు ఒకేసారి నాలుగు వార్డుల్లో విజయం సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, యువతకు ప్రజలు పట్టం కట్టారని చెబుతున్నారు.

## జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జి.పి.ఎఫ్) పై వడ్డీ రేటు వెంటనే ప్రకటించాలి

**ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్**



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల నుండి మినహాయించబడుతున్న సాధారణ భవిష్య నిధి (జిపిఎఫ్) పై వడ్డీ రేటు వెంటనే ప్రకటించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జగిత్యాల జిల్లా శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గారికి మెయిల్ ద్వారా వినతి పత్రం సమర్పించినట్టు ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు బైరం హరికిరణ్ , పాలెపు శివరామకృష్ణ తెలిపారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ ఇంతవరకు కేవలం 202223 ఆర్థిక సంవత్సరం వరకు మాత్రమే వడ్డీ రేటు ప్రకటించడం వల్ల 2023 తర్వాత జిపిఎఫ్ స్లిప్పులు జనరేట్ కాకపోవడం వల్ల ఉద్యోగి భవన నిర్మాణ నిమిత్తం, పిల్లల చదువుల , పెళ్లిళ్ల నిమిత్తం పార్ట్ ఫైనల్స్ బిల్లులు క్లెయిమ్ చేసుకోలేక పోతున్నారని, లోన్ కూడా తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ అయిన వారి యొక్క ఫైనల్ పేమెంట్స్ పూర్తిగా ఆగిపోవడం వల్ల వారు కూడా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు.

## నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పాలకుర్తి మండలం ఈసాల తక్కల్లపల్లి మాజీ సర్పంచ్ కుశనపల్లి కనకమ్మ (68) శుక్రవారం గుండెపోటుతో మరణించారు. 2000 సంవత్సరం నుంచి 2005 సంవత్సరం వరకు ఆమె ఈసాలతక్కల్లపల్లి గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. ప్రస్తుతం ఆమె ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం వంట మనిషిగా పని చేస్తున్నారు. స్కూల్‌లో వంట పనులు చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయి మృతి చెందింది. ఆమె మరణం పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో భర్త మరణం

**-భార్య వార్డు మెంబర్‌గా గెలుపు**

**-జీవితంలో ఓడి ప్రజల్లో గెలుపు -మచ్చుపేటలో విషాదం**

ముత్తారం, ప్రభాతవార్త:





ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన పోలుదాసరి శ్రీనివాస్ (35) అనే వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన భార్య పోలుదాసరి శ్రీలత 4వ వార్డు అభ్యర్థిగా పోటీ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో బుధవారం రాత్రి శ్రీనివాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ గురువారం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గురువారం జరిగిన ఎన్నికల్లో శ్రీలత ఓట్ల మెజారిటీతో తన ప్రత్యర్థిపై గెలుపొందారు. ఓవైపు భర్త మరణం... మరోవైపు వార్డు మెంబర్‌గా గెలుపొందిన ఆనందం చూడకముందే భర్త మరణ వార్త విన్న శ్రీలత, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. మృతుడు శ్రీనివాస్ కుమారుడు, కుమార్తె ఉన్నారు. శ్రీనివాస్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

## వేములవాడ నంది కమాన్ దగ్గర రోడ్ ప్రమాదం

**ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టిన కారు**
**ముగ్గురికి తీవ్ర గాయాలు**

**మద్యం మత్తులో కారు డ్రైవర్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నంది కామన్ దగ్గర ఓ కారు బీభత్సం సృష్టించింది. డ్రైవర్ మద్యం సేవించి కారు నడుపుతూ అదుపుతప్పి ఎదురుంగా వస్తున్న ఆటోని ఢీకొట్ట



డంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకి తీవ్ర గాయాలు కాగా ఒకరికి కాలు విరుగగా మరో మహిళకు ముక్కుపై గాయం అయింది. కాగా ఆటోను ఢీ కొట్టిన కారు రోడ్డు పక్కనే ఉన్న ఇంటిలోకి వెళ్తూ గేటును ఢీకొట్టగా గేటు కూడా ధ్వంసం అయింది. కారు ఇంటిలోకి వెళ్తే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉండేది. అటుగా వెళుతున్న కొందరు ప్రమాదంలో గాయపడిన వారిని ఆటోలో వేములవాడ ఏరియా ఆసుపత్రిలో తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు..

# ప్రతిపక్షాలు ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు నూతన గ్రామ సర్పంచులకు ఘన సన్మానం కార్యక్రమం**





**కోరుట్ల, ప్రభాతవార్త :** ప్రతిపక్షాలు ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ అన్నారు. కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం ల ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు, ఉప సర్పంచులు వార్డు మెంబర్ల ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో 78 గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 44 స్థానాల్లో గెలుచుకోవడం జరిగిందన్నారు. కోరుట్ల మండలం తిమ్మాయిపల్లి, అయిలాపూర్,కల్లూరు, ధర్మారం,వెంకటాపూర్, చిన్న మెట్పల్లి, మోహన్ రావు పేట వంటి కీలక గ్రామాలతో పాటు మెట్పల్లి మండలంలోని వెల్లుల్ల, బండలింగాపూర్, రామలచ్చక్క పేట, జగ్గాసాగర్,మల్లాపూర్ మండలంలోని పాత దామరాజ్ పల్లి, గోధూర్, శ్రీరాంపూర్, వాల్గొండ తండా, కొత్త ధామరాజు పల్లి, ఇబ్రహీంపట్నం మండలం పకీర్ కొండాపూర్,వేముల కుర్తి వంటి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు నిదర్శనమన్నారు. వేంపేట గ్రామంలో గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం కాకుండా ఎల్లమ్మ గుడి వద్దకు రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారానే అక్కడ ప్రత్యర్థి అభ్యర్థులు ఎంత ఖర్చు పెట్టినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం అభినందనీయమని, గోధూర్ గ్రామ సర్పంచ్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా 1800 ఓట్ల మెజార్టీతో సమీప బిఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం జరిగిందన్నారు. నూతనంగా గెలిచిన గ్రామ



సర్పంచ్ గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం అనునిత్యం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే ధ్యేయంగా పని చేయడం ద్వారానే మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు. వేంపేట గ్రామంలో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం ప్రతిపక్షాలు ఓటర్లను ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనునిత్యం గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయడమే కాకుండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయించడం ద్వారానే అక్కడ ఆయన గెలుపొందడం జరిగిందన్నారు. కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లి గ్రామంలో తల్లి కూతుర్ల మధ్య బిఆర్ఎస్ పార్టీ చిచ్చుపెట్టి తల్లిని బలవంతంగా పోటీ చేయించడం జరిగిందని, అయినా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించడం జరిగిందన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో జనరల్ స్థానం అయినప్పటికీ అక్కడ బీసీ అభ్యర్థిని నిలబెట్టి 570 కోట్ల మెజార్టీతో బీసీ అభ్యర్థి రామకృష్ణ గెలుపొందడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంఘ భవనాలకు నిధుల మంజూరు చేయడమే ఇట్టి గెలుపుకు నిదర్శనం అన్నారు. ముత్యంపేట గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం గ్రామానికి సంఘ భవనాల నిధులు మంజూరుకు ఎందుకు కారణమన్నారు. ఫకీర్ కొండాపూర్ గ్రామంలో 30 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామంలోని సంఘ భవనాలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ఎందుకు నిదర్శనం అన్నారు రాబోయే స్థానిక సంస్థలు జడ్పిటిసి ఎంపీటీసీ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జరిపిన ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కమలాపూర్ సర్పంచ్ సతీష్ విజయోత్సవం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు లొంగకుండా తనను గెలిపించిన ప్రజలకు కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సేవా చేసే వారికి మాత్రమే మా గెలుపు, డబ్బుకు కాదు అని స్పష్టం చేశారు. ఈ గెలుపు మంచితనానికి, సేవకు, డబ్బుకు మధ్య జరిగిన పోరులో ధర్మం గెలిచిందని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులతో పాటు తమ పార్టీ (బీజేపీ)లోని కొంతమంది వ్యక్తులు కూడా తెరవెనుక రాజకీయం చేసి, కుట్రలు పన్నినా ప్రజలు తనను రాష్ట్రంలో రెండో అత్యధిక మెజార్టీతో గెలిపించారని పేర్కొన్నారు. ఈటల రాజేందర్‌ను పతనం చేయాలని జరిగిన కుట్రలను కమలాపూర్ ప్రజలు తిప్పికొట్టారని తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కేవలం సోషల్ మీడియాలో ఉండడానికి ప్రయత్నిస్తున్నారే తప్ప పనులు చేయడం లేదని విమర్శించారు.



ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, నాయకులు బుర్ర కరుణాకర్, మౌటం సంపత్, పిల్లి సతీష్, పబ్బు సాంబయ్య, మార్కా అశోక్, రామ్ శెట్టి రాజయ్య, ఒస్కుల కీర్తన, తుమ్మ స్వాతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

**బీబీనగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లా సరిహద్దులోని కొండమడుగు మెట్టు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో సీఐ ప్రభాకర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపిస్తున్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా, జరగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.హైదరాబాద్ - యాదాద్రి జిల్లా సరిహద్దు కావడంతో అభ్యర్థులు మద్యం, నగదు, బహుమతులు రవాణా చేసే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో పోలీస్



సిబ్బంది పాల్గొన్నారు.




## కోరుట్ల డిపో నుండి అయ్యప్ప శబరిమల యాత్ర కు ఆర్టీసీ బస్ బుకింగ్

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ కంటేశ్వర్ సేవా సమితి గురు స్వాములు సాయిరాం గోపాల్, తోటరాజు, మరిపెల్లి శంకర్ గౌడ్, వెంకన్న, జితేందర్, గాజేంగి రాజేందర్ ల బృందం తో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర కు ఆర్టీసీ బస్సును శుక్రవారం బుక్ చేసుకున్నారు. గత సంవత్సరం కోరుట్ల డిపో నుండి శబరిమల యాత్రకు బస్సులు బుక్ చేసుకొని తీసుకుని వెళ్లడం జరిగిందని, నాణ్యమైన బస్సులను, మంచి నైపుణ్యత కలిగిన డ్రైవర్లను ఇస్తామన్నారు. ఈ సంవత్సరం కూడా శబరిమల యాత్రకు కోరుట్ల డిపో బస్సును బుక్ చేసుకుని తీసుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్డెంట్ లక్ష్మయ్య, ఆఫీస్ సూపర్డెంట్ గంగారం, ఆఫీస్ డిప్యూటీ సూపర్డెంట్ ఫైనాన్స్ బాబు, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ షాధిక్ అలీ, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్, బస్ పాస్ ఇంచార్జ్ రమేష్ మెకానిక్ పండితు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని వల్లంపల్లి మాచపూర్ గ్రామ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నారు. వల్లంపెల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సట్ట భూమేష్, ఉప సర్పంచ్ తుర్తి రమ్య, వార్డు సభ్యులు మల్కా శ్రీనివాస్, మందులు గంగాధర్, మాచాపూర్ గ్రామ సర్పంచ్ పేటేరి రోజా, వార్డు సభ్యులు పెట్టేరి రాజశేఖర్, మంతెన అక్షయ్ లు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా ఎన్నికైన వల్లంపెల్లి, మాచాపూర్ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది

**చౌటుప్పల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

సోలార్ ద్వారి విద్యుత్ ఉత్పత్తి పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని పర్యావరణ ఇంజనీర్ పిసిబి రీజినల్ ఆఫీసర్ ఎం.వెంకన్న అన్నారు. దివీస్‌లో సూర్యరశ్మి ద్వారా విద్యుత్ తయారు చేసే 680 కెవి. సోలార్ పవర్ ప్లాంట్‌ను ఆయన దివీస్ జనరల్ మేనేజర్ పి.సుధాకర్‌రావుతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను మరింత ఏర్పాటు చేసుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ డిజిఎం కె.సురేష్, ఎజిఎంలు బి.శ్రీనివాస్‌రావు, రాఘవేంద్ర తదితరులున్నారు.

# జగిత్యాల జిల్లా తుంగూర్‌లో యువనాయకుడి జీరో బడ్జెట్ రాజకీయాలు

– ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ మార్పు దిశగా వేగంగా పయనం

జీరో బడ్జెట్‌తో ప్రజల హృదయాలను గెలిచిన తుంగూర్ యువరైతు

**బీర్ పూర్ ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామం – రాజకీయాలు అంటే ఖర్చు, ప్రదర్శన, ప్రలోభాల పర్వం అనుకునే ఈ కాలంలో, ఒక యువరైతు సరికొత్త దారిని ఎంచుకున్నాడు.“జీరో బడ్జెట్ రాజకీయాలు” అనే సిద్ధాంతాన్ని కేవలం నినాదంగా కాకుండా తన జీవిత ధ్యేయంగా మార్చుకున్నాడు. ప్రచార ఖర్చులు లేకుండా, పెద్దల సాయం లేకుండా, కేవలం ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్న ఈ యువనాయకుడు గ్రామంలో మాత్రమే కాదు, మొత్తం మండలంలో చర్చనీయాంశంగా నిలుస్తున్నాడు.సంపూర్ణ పారదర్శకత.. సంపూర్ణ నిస్వార్థతరైతు కుటుంబంలో జన్మించిన ఈ నాయకుడు పదవులు లేదా లాభాలు కాక, సేవే ప్రధానంగా నమ్ముతాడు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం, ప్రతి ఇంటి తలుపు తట్టి మాట్లాడడం, ప్రతి వృద్ధుడిని మర్యాదగా ఆప్యాయంగా చూసుకోవడం ఈ సాదాసీదా చర్యలే తుంగూర్ గ్రామ ప్రజల హృదయాలను గెలిచాయి. ఆయన చెబుతాడు, “రాజకీయాలు సత్యం ఆధారంగా నడవకపోతే ప్రజాస్వామ్యం అర్థం కోల్పోతుంది. నా బడ్జెట్ శూన్యం అయినా, నా విశ్వాసం ప్రజల్లో అపారం.”జీరో బడ్జెట్ – ఫుల్ రిజల్ట్ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సాగుతున్న ఆయన రాజకీయ ప్రయాణం అద్భుత ఫలితాలు ఇస్తోంది. పోస్టర్లు, బ్యానర్లు, విందులు, బహుమతులు లేకుండా మాత్రం కానీ ప్రతి మాట, ప్రతి హస్తదర్శనం ఆయనకు కొత్త మద్దతును తెచ్చిపెడుతోంది. గ్రామ యువత చెబుతోంది –“డబ్బు ఖర్చు చేసి ఓట్లు కొనేవారికంటే నిజం చెప్పి విశ్వాసం సంపాదించే నాయకుడే మాకు కావాల్సి అని.ప్రత్యర్థులలో కలవరంఈ యువనాయకుడి ప్రజాదరణ పెరుగుతున్న కొద్దీ, సాంప్రదాయ రాజకీయ పద్ధతులపై ఆధారపడే నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు“డబ్బు, మద్యం, విందులు” ఆధారంగా ఓట్లు పొందే తీరూ తుంగూర్లో ప్రభావం కోల్పోతున్నట్లు స్థానికులు భావిస్తున్నారు. ప్రజలు ఇప్పుడు మాట నిలబెట్టే నాయకుడిని కోరుతున్నారు. ప్రత్యర్థులు చెబుతున్నారు “ఈసారి రాజకీయాలు పాత తరహాలో జరగడంలేదు” అని.ప్రజల నమ్మకం – చరిత్ర సృష్టించనున్నాడుప్రతి గల్లీ, ప్రతి చెరువు దగ్గర, పొలాల మధ్య వినిపించే మాట ఒకటే –“మన బిడ్డ గెలవాలి, మార్పు తెచ్చాలి.” ఈ విశ్వాసమే ఆయనకు ప్రధాన బలం. ప్రజల మనసులను గెలుచుకున్న నాయకుడు, కేవలం ఓటు రాజకీయం కాదు, విశ్వాస రాజకీయం అనే కొత్త దారిని చూపిస్తున్నాడు.కొత్త రాజకీయ సంస్కృతికి నాందితుంగూర్ నుంచి మొదలైన ఈ ప్రయాణం, గ్రామీణ రాజకీయాల్లో కొత్త ఆశను నింపుతోంది. “జీరో బడ్జెట్” అనే భావన ఇప్పుడు “ప్రజల బడ్జెట్”గా పరిణమిస్తోంది. ఆయన సత్యనిష్ఠ, సేవాభావం, యువతతో అనుబంధం ఇది కొత్త తరానికి స్ఫూర్తిగా మారుతోంది. గ్రామ ప్రజలు నమ్ముతున్నారు ఈ మార్పు తుంగూర్ వరకు మాత్రమే కాదు, త్వరలో మొత్తం జిల్లా రాజకీయ వాతావరణాన్ని మార్చేస్తుందని.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన చందుర్తి

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలోని గచ్చుబావి ప్రాంతంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు,గూడెం గుట్ట అయ్యప్పస్వామి దేవస్థాన గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమచార్యుల చేతుల మీదుగా మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, 18 సంవత్సరాల నుండి చందుర్తి మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవైతిగా వస్తుంది, మహా పడిపూజ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములు ఎమ్మెల్యేను సన్మానించారు, అయ్యప్ప స్వాముల భక్తి పాటలతోశరణు ఘోషతో చందుర్తి మార్మోగింది. మహా పడిపూజలో విద్యార్థుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, ఈ కార్యక్రమంలో చందుర్తి సర్పంచ్ పులి సత్యం, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, నాయకులు పోతరాజు నగేష్, భూమేష్, రవి, రాజు, రవీందర్ రావు తో పాటు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# స్లేట్ హైస్కూల్లో మాక్ ఎన్నికలు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:






జగిత్యాల జిల్లా కేంద్రం మిషన్ కాంపౌండ్ లో గల స్లేట్ హైస్కూల్లో విద్యార్థులచే శుక్రవారం మాక్ పోలింగు నిర్వహించారు ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులు మాకు ఎన్నికల ప్రక్రియ గురించి తెలియజేశారు ఎన్నికల ప్రకటన,నామినేషన్ల దాఖలు,నామినేషన్ల పరిశీలన, పోలింగు,ఓటింగ్ ఫలితాల ప్రకటన ఇలా ప్రజాస్వామ్య పాలనకు ఓటు హక్కు యొక్క ప్రాధాన్యత తెలియజేశారు అనంతరం ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యతను, విశిష్టతను, వీటితోపాటు ప్రజాస్వామ్య విలువలు,హక్కుల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి,డైరెక్టర్లు తిరుపతిరెడ్డి,రాజ్యలక్ష్మి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక కుంకుమార్చన





**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో గల శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాత దేవాలయంలో శుక్రవారం రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి మంగళహారతులను సమర్పించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రతి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష సంఖ్యలు మాతలు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించి అమ్మవారికి ఒడు బియ్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకొని,అమ్మవారిని దర్శించుకున్నా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం జగిత్యాల పలువురు పాత్రికేయులు అమ్మవారిని దర్శించుకోగా ఆలయ కమిటీ సభ్యులు వారికి తీర్థ ప్రసాదం అందజేసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు చల్లం సరూప సత్తయ్య, జగిత్యాల పాత్రికేయులు జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఏన్నం కిషన్ రెడ్డి, సిరిసిల్ల వేణుగోపాల్, ఎల్లాల రాజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి జట్టుకు క్రాంతి ఎంపిక

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త :



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సలువల క్రాంతి రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 15న రాజస్థాన్లో జరిగే అండర్18 బాలబాలికల జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్రం తరుపున పాల్గొనే జట్టులో ఆడనున్నాడు. ఈమేరకు రాష్ట్ర స్థాయి జట్టు తరుపున జాతీయ స్థాయిలో పాల్గొనున్న క్రాంతిని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నమనేని శ్రీకుమార్, ప్రధాన కార్యదర్శి రాందాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజయ్య, అధ్యాపాక బృందం అభినందించారు.

# ఏడవ రోజుకు చేరిన నవాహినిక మహాభారత ప్రవచన మహాయజ్ఞం

జగిత్యాల, టౌన్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్ లోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న నవాహిని క మహాభారత ప్రవచన మహా యజ్ఞం ఏడవ వ రోజుకు చేరింది. శృంగేరి శారదా పీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి, బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రిచే వైభవోతంగా సాగిపోతున్న ఈ ప్రవచన జ్ఞాన యజ్ఞం కు వచ్చే భక్తుల సంఖ్య ఏడవ వ రోజు ఇంకా పెరిగింది. ఈనాటి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ ఎల్.రమణ,మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి హాజరై ప్రత్యేక పూజలు జరిపి శాస్త్రి చే ప్రసాదం అందుకున్నారు.ఈ సందర్భంగా మహా భారత ప్రవచనం గురించి మాట్లాడుతూ,ఆధ్యాత్మికతతోనే ఏదైనా సాధించ వచ్చు నని అన్నారు.భోగ శ్రావణి భక్తుల నిద్దేశించి ప్రసంగించారు. మహాభారతంలోని ప్రతి ఘట్టం శాస్త్రి వివరిస్తుంటే శ్రోతలు మంత్రముగ్ధులై వినడం కనిపించింది.ఆనాటి భారత కథ ఈనాడు ప్రతి ఇంట్లో జరిగే సంఘటనలేనని, అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్,శీల శ్రీనివాస్, మార కైలాసం కోటగిరి శ్రవణ్ కుమార్,బోనగిరి రామనారాయణ,మున్సిపట్ల దేవేందర్,జిల్లా ప్రభాకర్,నూనె కుమార్,మార రాజేశం,ఎర్ర అశోక్,క్యాస శేఖర్,టీవీ సూర్యం,పాంపట్టి రవీందర్,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులకు గైర్హాజరైన 181 మందికి షోకాస్

గోదావరి ఖని, ప్రభాత వార్త:



మొదటి దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విధులకు హాజరు కాకుండా దూరంగా ఉన్న 181 మంది ఎన్నికల సిబ్బందికి షోకాస్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ డిసెంబర్ 10, 11 తేదీలలో విధులకు గైర్హాజరైన 53 మంది పోలింగ్ అధికారులు, 128 మంది ఓపిఓలకు కలెక్టర్ షోకాస్ నోటీసులు జారీ చేసినట్టు చెప్పారు. విధులకు హాజరు కాకపోతే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈనెల 14న జరగనున్న రెండో విడత పంచాయతీ ఎన్నికల విధులకు సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు.కాగా రామగుండం నియోజకవర్గంలోని పాలకుర్తి, అంతర్గాం మండలాలలో ఈ నెల 14న రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి.

# మార్గశిర అనఘాష్టమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు

అమ్మ వారికి ముడుపు సమర్పణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం మార్గశిర మాసం, శుక్ల పక్షం, శుక్రవారం..అనఘాష్టమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. తదనంతరం ..అమ్మ వారికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు గీత, రాణి, అవంతిక, నీరజ, అర్చన,లావణ్య, సునీత, సన్నిహిత, రోజ రాణి, మానిక, విజయ లక్ష్మి, రుచిత, శ్రీశైల, పెద్ది వాణి, శ్రీనిజ, హర్షిని, ప్రసన్న, అర్చకులు శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్దే తమ లక్ష్యం

**నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మానం.**

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్దే తమ ద్యేయంగా పనిచేస్తామని, గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నూతనంగా ఎన్నికైన సర్పంచులకు తన వంతు సహకారం అందిస్తామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మెటుపల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల మండలాల్లో నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ సర్పంచులు,ఉప సర్పంచులు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలువగా..ఎమ్మెల్యే వారిని సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధే తమ ప్రధాన ధ్యేయంగా పని చేయాలని, ప్రజలకు అవసరమైన ప్రతి సేవలో సర్పంచ్-ఉప సర్పంచులకు తాను ఎప్పటి కప్పుడు అండగా, భరోసాగా ఉంటానని పేర్కొన్నారు.గ్రామాల



అభివృద్ధిని వేగవంతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని వారికి సూచించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మారు సాయిరెడ్డి, ఎలాల దశరథ్ రెడ్డి, సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దారిశెట్టి రాజేష్,నోముల లక్ష్మరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సేవలతోనే గుర్తింపు

## సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు

**.మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:**




వైద్య రంగంలో నాణ్యమైన సేవలతోనే వైద్యులకు మరియు సిబ్బందికి గుర్తింపు వస్తుందని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోగులకు ప్రభుత్వ వైద్య సేవలు సకాలంలో అందించడంతో పాటు, వారికి వైద్యపరమైన విజ్ఞానాన్ని సైతం అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. బాల్య వివాహాల్ని నిరోధించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన బాల్య వివాహ్ ముక్త్ భారత్ పథకం గూర్చి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఆసుపత్రిలోని అవుట్ పెషేంట్ రికార్డుల్ని, ఇన్ పెషేంట్ గదుల్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. మధ్యంతరంగా ఆగిపోయిన ఆసుపత్రి బిల్డింగ్ గూర్చి వైద్యులు న్యాయమూర్తి దృష్టికి తీసుకురాగా, ఆయన విషయాన్ని వ్రాతపూర్వకంగా కలెక్టర్ నోటీసులో పెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, వైద్యులు డా. పట్నాల అమరేశ్వర్, డా. జగదీశ్వర్, డా. రాజేశ్వర్, డా. మహేష్, డా. చందన, ఐసిటిసి కౌన్సిలర్ అంగరి రమేష్ కుమార్, రిటైనార్ లాయర్ కాజీపేట స్రవంతి, న్యాయవాదులు కోటగిరి వెంకటస్వామి, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, గజ్జెల్లి రామదాస్, గురిజెల గోపి, బాస రాములు మరియు ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

# నిషేదం సరే.. నియంత్రణ ఏది.

అధిక
తాగుడు వద్దు.. ఆరోగ్యమే
ముద్దు..
స్థానిక సమరంలో మద్యం పంపిణీలో
అడ్డుకట్ట పడేనా..
మద్యంకు బానిసై యువత
చిన్నాబిన్నం..

**సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మునుగోడు నియోజకవర్గంలోని వైన్ షాపుల నిర్వాణ విషయంలో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన సూచనలు మూనాళ్ల ముచ్చటగానే మిగిలింది. మొదటి నుంచి మునుగోడులో మద్యం షాపుల నిర్వాహణ యావత్ తెలంగాణ రాష్ట్రంలో మద్యం పాలసీ ఒకలా ఉంటే మునుగోడులో మాత్రం తాను చెప్పిన విధంగానే మద్యం షాపుల యజమానులు నడుచుకోవాలని హుకూం జారీ చేశారు. అనుకున్నట్లుగానే మద్యం టెండర్లు దక్కించుకున్న యజమానులు స్థానిక ఎమ్మెల్యేను కలిసి తాము చెప్పిన విధంగానే నడుచుకుంటామని, ఊరి బయటే షాపుల నిర్వాహణ చేపడతామని, మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతే షాపులు ప్రారంభించి ఆరు గంటల సిట్టింగ్ రూములకు అనుమతి ఇస్తామని కొత్తగా టెండర్లు దక్కించుకున్న యజమానులు హామీ ఇచ్చారు. కానీ రోజులు గడుస్తున్న కొద్ది ఎమ్మెల్యే ఆంక్షలను తుంగలో తొక్కి మద్యం షాపుల నిర్వాహకులు మునుగోడులో సైతం రాష్ట్రంలో ఉన్న మద్యం పాలసీనే అమలు చేస్తున్నారు.

### నిషేదం సరే.. నియంత్రణ ఏది..

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో బెల్టు షాపులను నిషేదించాలని, నిషేదించిన గ్రామాలకు తాను వ్యక్తిగతంగా పారితోషకాలను అందిస్తానని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పదే పదే చెబుతూ వచ్చారు. ఆ సమయంలో ఎమ్మెల్యే ఇచ్చిన సూచనకు ప్రజలు, మేధావుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. మద్యం నిషేదంతో గ్రామాలు, మద్యంకు బానిసలైన కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని భావించారు. కానీ అందుకు బిన్నంగా గ్రామాల్లో బెల్టు షాపుల నియంత్రణను అరికట్టడంలో ఎక్సైజ్ అధికారులు విఫలం చెందారని ప్రజల నుంచి బలమైన ఆరోపణలు లేకపోలేదు. తిరిగి గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందని, ఆమ్యామ్యాలకు పాల్పడుతున్న ఎక్సైజ్ అధికారులు ఎమ్మెల్యే మాటలను పెడ చెవిన పెట్టి బెల్ట షాపుల నిర్వాహకులకు కొమ్ము కాస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు.

### స్థానిక సమరంలోనైనా మద్యంకు అడ్డుకట్ట పడేనా..

అధిక తాగుడు వద్దు.. ఆరోగ్యమే ముద్దు.. అనే నినాదంతో స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి గ్రామాల్లో బెల్టుషాపులను నిషేదించాలని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదని మేధావి వర్గాలతో పాటు యువత పేర్కొంటుంది. కాగా గతంలో జరిగిన ఎన్నికల సమయాల్లో యువత మద్యంకు బానిసలై ఎన్నికల అనంతరం మద్యం కోసం తప్పుడు మార్గాలను అన్వేశించి ఆ కుటుంబాలు చిన్నబిన్నం కావడంతో పాటు మద్యంకు బానిసలై మద్యం తీసుకునేందుకు డబ్బులు లేక, ఉపాధి లభించక తల్లి దండ్రులను వేదింపులకు గురి చేసి దొంగతనాలకు పాల్పడుతున్న సంఘటనలు లేకపోలేదు. ఇకనైనా ఈ దఫా జరుగుతున్న స్థానిక సమరంలో అభ్యర్థులు మద్యం, డబ్బులు పంపిణీ చేయకుండా ఎమ్మెల్యే చొరవ చూపాలని మేధావి వర్గాలు కోరుతున్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలను ఆరోగ్యంగా, ఆర్థికంగా చిన్నా బిన్నం చేస్తున్న మద్యం, అధిక తాడుగుకు అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశంతో బెట్టు షాపుల నియంత్రణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నియొజకవర్గంలో నియంత్రణకు సంకల్పంచారు. సంకల్పం మంచిదే అయినప్పటికీ అందుకు భిన్నంగా ఎక్సైజ్ అధికారులు తూట్లు పొడుస్తున్నారు. మద్యం షాపుల నిర్వాహకులు ఇస్తున్న అమ్యామ్యాలకు పాల్పడుతూ వారి కను సన్నల్లోనే గ్రామాల్లో అనధికారిక బెట్టు షాపులను ఏర్పాటు చేయించి దొడ్డి దారిన మద్యంను సరఫరా చేయిస్తున్నారు. మద్యం షాపుల నుంచి కాటన్ల కొద్ది మద్యంను బయటికి పంపించకుండా అరికడితే చాలు గ్రామాల్లో మద్యం లేకుండా చేయవచ్చుని, ఆ పని చేయకుండా ఎక్సైజ్ అధికారులు మద్యం షాపు నిర్వాహకులకు సహకరిస్తూ అనధికారికంగా గ్రామాల్లో వైన్స్ షాపులను తలపించేలా బెట్టు షాపుల నిర్వాహణ జరుగడం గమనార్హం.

# మెట్‌పల్లి వార్త



## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతతో సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ అమృత 2.0 పథకం కింద పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా సంఘ సమాఖ్యలకు మొక్కలను పంపిణీ చేశారు. ఇది మొక్కలను పెద్ద చెరువు కట్ట పైన నాటారు వీటి సంరక్షణ బాధ్యత ఇందిరా ప్రియదర్శి మహిళా సమాఖ్య అలాగే శ్రీ రాజరాజేశ్వర మహిళా సమాఖ్య సంఘాల మొక్కల సంరక్షణ బాధ్యత అని తెలిపారు. ప్రతిరోజు మొక్కలకు రెండు సంఘాల మహిళలు నీరు పోసి మొక్కలను సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ నాగేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, టిఎంసి సోమిడి శివ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ రాజరాజేశ్వరి సంఘం ప్రతినిధులు విజయ,భాగ్య, లత, రమాదేవి, సుధా, కళావతి, మోనిక, ఆర్పీలు జ్యోతి పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**అడ్డగూడూరు,డిసెంబర్ 12 ప్రభాతవార్త:**



పంచాయతీ ఎన్నికల్లో ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసిల్దార్ శేషగిరిరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి తెలంగాణ చౌరస్తా వరకు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎస్ఐ వెంకట్ రెడ్డి, డీటీ. నర్సింహా రావు, ఏంపీవో ప్రేమలత, ఏపీఎం కళావతి హరికిషన్ రావు, ఆర్ఐ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి లో తొలి విజయం

**బీజేపీ 8వ వార్డు నుంచి లింగంపల్లి యశోద విజయం**

**జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 12 (ప్రభాత వార్త):**

అర్వపల్లి గ్రామంలో గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో మొదటిసారిగా భారతీయ జనతా పార్టీ (తీరిశి) తరఫున 8వ వార్డు నెంబర్ నుంచి బీజేపీ మండల నాయకుడు లింగంపల్లి సైదులు తల్లి లింగంపల్లి యశోద పోటీ చేసి ఘనవిజయం సాధించారు. గ్రామస్థుల ఆశీర్వాదంతో వచ్చిన ఈ విజయాన్ని సైదులు ప్రజలకు అంకితమిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సైదులు, అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఇతర కీలక నాయకులు, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ జిన్నె అశ్విన్ ముదిరాజ్ కు వార్డ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.తర్వాత యశోద బిజెపి రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి విజయాన్ని పంచుకున్నారు. గ్రామస్థులు ఇచ్చిన మద్దతుతో పార్టీ బలం పెరుగుతోందని ఇద్దరూ సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రజా పాలనకు ప్రజలు పట్టం కడతురు

.సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనకు ప్రజలు పట్టం కడుతున్నారని అన్నారు.పల్లెపోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడమే దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు.మొదట విడత ఫలితాల్లాగానే రెండు, మూడు విడత ఎన్నికల ఫలితాలు ఉంటాయని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పల్లెల ప్రజలను కోరారు.రెండు సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి చేశాం అని అన్నారు.సంక్షేమం,అభివృద్ధిని సమపాలల్లో అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశానికి రోల్ మోడల్ గా చేస్తున్నాం అని అన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో దోపిడీకి, అన్యాయానికి గురైన ప్రజలు కాంగ్రెస్ కు అండగా నిలువాలన్నారు.రాష్ట్రాన్ని అంధకారంలోనిట్టి వారు మాత్రం కోట్లకు



అందలమెక్కారు అని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాం అని అన్నారు.స్థానిక పోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ ఐ అశోక్ పేర్కొన్నారు.శనివారం ఆయన మాటాడుతూరెండవ విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలు ఈ నెల14న జరుగనున్న నేపథ్యములోమండల ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.పోటీలో ఉన్న అభ్యర్థులు,వారి అనుచరులు, మద్దతుదారులు ఎవరైనా ఓటర్లను డబ్బులు,మద్యం, బహుమతులు, వివిధ రూపేనా ప్రలోభ పెట్టడం నేరమన్నారు.సుమారు 200 మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున మండల ప్రజలందరూ ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు ఎన్నికల అధికారు పోలీసుల కుసహకరించాలన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘింస్తే చర్యలు

సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం రవాణా,విక్రయాలు,కొనుగోళ్లపై ప్రత్యేక నిఘా ఉందని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి అన్నారు. ఎన్నికల సందర్భంగా హోల్‌సేల్ రూపంలో భారీగా మద్యం అమ్మిన వారిపై,కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు నుండి 90 కేసుల్లో 1337 లీటర్ల అక్రమ మద్యం సీజ్ చేయడం జరిగిందన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు . హోల్‌సేల్ రూపంలో భారీగా మద్యం అమ్మిన వారిపై ,కొనుగోలు చేసిన వారిపై నిఘా కఠినతరం చేసి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని , ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఆయా గ్రామాల్లోసర్పంచ్ లుగా పోటీలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు.రాబోయే రోజుల్లో మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారములో రావడం తథ్యమన్నారు.ఆయన వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వేణు పార్టీ సర్పంచ్ అభ్యర్థులు,నాయకులు పాల్గొన్నారు.

## మూతబడుతున్న టెక్స్ టైల్ పార్క్ పరిశ్రమలు తెరిపించాలి..

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ టెక్స్ టైల్ ను సందర్శించారు.ఈ సందర్భంగా కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఏర్పడినటువంటి టెక్స్ టైల్ పార్క్ లోని పరిశ్రమలు మూతపడడానికి ప్రధాన కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగానే పరిశ్రమలు మూతపడుతున్నాయని అన్నారు.గత 20 సంవత్సరాల క్రితం వేలాదిమందికి ఉపాధి కల్పనలో భాగంగా ఏర్పాటుచేసిన టెక్స్ పార్క్ లో నేడు 200 మంది కార్మికులకు కూడా ఉపాధి కల్పించకుండా పోతుందన్నారు.ఇలా జరగడానికి ప్రధాన కారణం టెక్స్ టైల్ పార్క్ లోని పరిశ్రమలకు విద్యుత్ సబ్సిడీ ప్రభుత్వం అందించకపోవడం , మార్కెట్ సౌకర్యం కల్పించకపోవడం , ప్రాసెసింగ్ డైనింగ్ యూనిట్లను ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇతర రాష్ట్రాల పవర్లూమ్ పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్న గుడ్డకు పోటీ తట్టుకోలేక సంక్షోభంలో కూరుకపోవడం జరుగుతుందన్నారు.పరిశ్రమలు రోజు,రోజుకు మూతపడడం వలన చుట్టుపక్కల ఉన్నటువంటి 5000 కార్మిక కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయిందని ఉపాధి కొరకు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు.విదేశాల నుండి పరిశ్రమలను ఆహ్వానిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన రాష్ట్రంలో ఉన్నటువంటి పరిశ్రమల పట్ల పూర్తిగా నిరక్ష్య ధోరణి వహిస్తున్నారని మండిపడ్డారు.కేంద్ర మంత్రిగా ఉన్న



బండి సంజయ్ నేతన్నల ఓట్లు కావాలే తప్ప పరిశ్రమ అభివృద్ధికి ఏనాడు కృషి చేయలేదని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పార్క్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కార్మికులకు ఉపాధి కల్పించాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ వస్త్రాల ఆర్డర్లు ఇచ్చి కార్మికులకు ఉపాధి కల్పించాలని కార్మికులందరికీ కనీస వేతనం 26,000 వచ్చే విధంగా కూలి నిర్ణయించి పిఎఫ్ , ఈఎస్ఐ , బోనస్ సౌకర్యాలు కల్పించాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి కార్మికుల ఉపాధి కొరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , జిల్లా అధ్యక్షులు కోడం రమణ,సిపిఎం సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజమౌళి,టెక్స్టైల్ పార్క్ అధ్యక్షులు కూచన శంకర్,పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గడ్డం రాజశేఖర్, పార్క్ కార్మికులు జెల్ల సదానందం, ఆకుబత్తిని శ్రీకాంత్,రాజమల్లు,రమేష్,ప్రభాకర్, వేణు,మనోహర్,వరప్రసాద్,కార్మికులు పాల్గొన్నారు..

## ముగిసిన ప్రచారపర్వం

.మొదలైన మద్యం,డబ్బుల పంపిణీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

స్థానిక సంస్థల సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల ప్రచారపర్వం శుక్రవారం సాయంత్రం ముగియడంతో గ్రామాల్లో మద్యం,డబ్బుల పంపిణీ జోరుగా సాగుతుంది.తంగళ్ళపల్లి మండలంలో 30 గ్రామాల్లో ప్రచార పర్వం ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు అన్ని రకాల తంటాలు పడుతున్నారు.గ్రామాల్లో వార్డు సభ్యులు కూడా మద్యం,మాంసం పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.ఆదివారం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం రాత్రి పెద్ద ఎత్తున డబ్బులను ఓటర్లకు పంపిణీ చేసేందుకు వార్డుల వారిగా లిస్టులను సిద్ధం చేస్తున్నారు.ఏది ఏమైనా ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది.

# ప్రచారం ముగిసింది అసలు మొదలైంది

ఇల్లంతకుంట,ప్రభాతవార్త.

మండలములోని ఆయా గ్రామాల్లోఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రంతో ముగిసింది.కానీ అసలైన ఓటర్ల లాబీయింగ్ శనివారం ఆదివారాలు జరుగుతాయని గ్రామాల్లో గుస గుసలు వినబడుతున్నాయి.ప్రచారం సాయంత్ర ముగిసిందో లేదో మద్యం,డబ్బుల పంపిణీ జోరుగా సాగుతుంది.ఇంకా కొన్ని గ్రామాల్లో ఏకంగా చికెన్, మటన్ తీసుకెళ్లి ఓటర్లను అభ్యర్థులు ప్రసన్నం చేసుకుంటున్నారు.మండలంలో 35 గ్రామాల్లో ప్రచార పర్వం ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను తాయిలాలతో మభ్య పెడుతూ పడరాని కష్టాలు పడుతున్నారు.కొన్ని గ్రామాల్లో ఏకంగా ఓటర్ కు 3 నుండి 4 వేల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు వినికిడి.ఆదివారం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున డబ్బులను ఓటర్లకు పంపిణీ చేసేందుకు కులాల వారీగా అభ్యర్థులు లిస్టు సిద్ధం చేసుకున్నారు.ఏది ఏమైనా ఎన్నికల నేపథ్యంలోగ్రామాల్లో మద్యం తాగినోనికి తాగినంత అన్నట్లు ఏరులై పారుతుంది

## ఫిజియోథెరపి డాక్టర్ దీప్తి రాణి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ డాక్టర్ దీప్తి రాణి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దీప్తి రాణి కేక్ కట్ చేసి పంచారు. ఆమె ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని పలువురు దీవించారు. ఫిజియోథెరపీ డాక్టర్ దీప్తి రాణి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ రవీందర్, డాక్టర్ సుస్మిత, ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ శ్రావణి, డాక్టర్ మోనిక, జమున, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మ, హెడ్ నర్స్ లక్ష్మి, మంజు కుమారి, సామంత్, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన ఖని న్యాయ వాదులు

...గోదావరిఖని, ప్రభాతవార్త: .

..ఖని అదనపు జిల్లా న్యాయమూర్తి ,న్యాయ వాదుల సంఘం ప్రధాన కార్యదర్శి పై అనుచితంగా ప్రవర్తించిన తీరును నిరసిస్తూ ఖని బార్ అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయ వాదులు శుక్రవారం తమ విధులను బహిష్కరించారు.దీంతో గోదావరిఖని అదనపు జిల్లా,సబ్ కోర్ట్,మూడు మున్సిఫ్ కోర్ట్ లలో విధులు స్తంభించాయి.ఖని న్యాయ వాదులకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్ట్ లలో న్యాయ వాదులు తమ విధులను బహిష్కరించారు...

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**-ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రెండవ విడత జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు మూడవ ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింవు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, డిపివో రఘువరన్, ఎలక్షన్ అబ్జర్వర్ జి. రమేష్, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు1531 (పీవో ప్రిసైడింగ్ ఆఫీసర్స్), ఇతర పోలింగ్ అధికారులు 2031 (ఏపివో )లను రెండవ విడత కొరకు కేటాయించినట్లు



తెలిపారు. నియమించిన ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే 7 మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.

# ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా

**◆జాబితాపూర్‌లో చిత్తారి శ్రీనివాస్ ఓటర్లకు విజ్ఞప్తి**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామ ప్రజలు ఆశీర్వధించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని



సర్పంచ్ అభ్యర్థి చిత్తారి శ్రీనివాస్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు జాబితా పూర్ సర్పంచ్ ఎన్నికకు ఈనెల 14 పోలింగు జరుగనుండగా శుక్రవారం ప్రచారం చివరి రోజున చిత్తారి శ్రీనివాస్ వెంట మహిళలు, యువకులు, వృద్ధులు, అన్ని వర్గాల ప్రజలు,వార్డు సభ్యుల అభ్యర్థులు వెంటరాగ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.నన్ను సర్పంచుగా గెలిపిస్తే జాబితాపూర్ గ్రామంలోని అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలైన అన్ని రకాల పింఛన్లు, ఇళ్ళు అందేలా కృషి చేస్తానని,గ్రామానికి అధిక నిధులు తెచ్చి రోడ్లు,మురికి కాలువలు,విద్యుత్ సౌకర్యం, త్రాగునిటీ సరఫరాకు అంతరాయం లేకుండా చూస్తామని,అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతానని గ్రామంలో ప్రధాన కూడలి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు భద్రత బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలు చేపడతానన్నారు.జాబితాపూర్ గ్రామాన్ని మోడల్ గ్రామంగా అభివృద్ధి పరుస్తానని చెబుతూ బ్యాట్ గుర్తుకు ఓటువేసి జాబితాపూర్ సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిత్తారి శ్రీనివాస్ ఓటర్లను కోరారు.

# తుంగూరు సర్పంచ్ ఎన్నికల్లో డబ్బు-మద్యం ప్రభావం

**-ప్రలోభాలకు గురిచేస్తున్న సర్పంచ్ పోటీ దారులు..**

**-అధికారులు అప్రమత్తం కావాలనే డిమాండ్**

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూరు గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేడి పెరుగుతోంది. ప్రజాస్వామ్య ప్రక్రియ నైతికతను దెబ్బతీసేలా డబ్బు, మద్యం, విందులతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఓటర్లను ఆకర్షించేందుకు బహిరంగ ప్రలోభాలుబుధవారం సాయంత్రం నుంచి గ్రామంలో అసాధారణ చురుకుదనం కనిపిస్తోంది. బీరు పెట్టెలు, బిర్యానీ ప్యాకెట్లతో పాటు మద్యం బాటిళ్లు ఇంటింటికీ చేరుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నగదు బదులుగా యూపీఐ ద్వారా లావాదేవీలు జరుగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఒక్కో ఓటుకు ..2,000 నుంచి ..5,000 వరకు ఆఫర్లు వస్తున్నాయని సమాచారం.అభివృద్ధి చర్చలపై ముసుగుఅభ్యర్థుల మేనిఫెస్టోలు, అభివృద్ధి హామీలు పక్కకు తొలగిపోయి, భారీ విందులు, పార్టీలు, హోటల్ బుకింగులు ప్రచారాన్ని ఆధిక్యం చేస్తున్నాయి. ఈ ధోరణిపై గ్రామ ప్రజల్లో ఆందోళన నెలకొంది."ఓటు విలువ అమ్మకానికి కాదు" - యువత హెచ్చరితొలిసారి ఓటు వేసే యువతలో అవగాహన పెరుగుతోంది. "ఒక రోజు మద్యం కోసం ఓటు అమ్ముకుంటే ఐదు సంవత్సరాల నష్టం అనే ఆలోచన ప్రధానంగా మారుతోంది. మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు అక్రమ లావాదేవీలను అరికట్టేందుకు ఎన్నికల అధికారుల జోక్యం అవసరమని కోరుతున్నారు.తీవ్రమైన పోటీ, కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరంబీర్‌పూర్ మండలంలోని 17 పంచాయతీలలో ఒకటి మాత్రమే ఏకగ్రీవం కాగా, మిగిలిన 16 చోట్ల పోటీ తీవ్రంగా ఉంది. వాటిలో తుంగూరు అత్యంత ప్రాధాన్య హాట్‌స్పాట్‌గా మారింది. ప్రలోభాల రాజకీయాలు కొనసాగితే ప్రజాస్వామ్య ప్రక్రియ దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.సానుకూల మార్పు దిశగా అడుగులుఈ నేపథ్యంలో గ్రామంలోని యువగుంపులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి "మద్యం కాదు.. భవిష్యత్తుకే ఓటు" అనే సందేశాన్ని ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రయత్నాలు తుంగూరులో ఆరోగ్యకరమైన ఎన్నికల సంస్కృతిని బలోపేతం చేసే అవకాశముందని గ్రామస్తులు ఆశిస్తున్నారు.

# అంగరంగ వైభవంగా కాలభైరవ స్వామి జయంతి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలోని సహస్ర లింగాల దేవాలయంలో శుక్రవారం కాలభైరవ జయంతి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా పలు పుష్పాలతో నిమ్మకాయల దండలతో అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. జయంతి సందర్భంగా విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి స్వాహస్థాలతో పంచామృతాభిషేకాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయం నిర్వాకులు నలామాసు గంగాధర్ మాట్లాడుతూ మహాకాలాష్టమి రోజున కాలభైరవుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తే



అన్ని శుభాలే కలుగుతాయని భక్తుల విశ్వాసం మని అందుకే జయంతి సంద ర్భంగా స్వామి వారిని విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పంచామృతా భిషేకాలను నిర్వహించారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నలమాసు గంగాధర్ ఆలయ కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం భక్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఈవీఎం గోదాము తనిఖీ

**భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన కలెక్టర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం రోజున దరూర్ క్యాంప్ లో ఈవీఎం లను భద్రపరిచిన గోదామును రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గారి ఆదేశాల మేరకు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత ,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టరేట్ ఏవో హకీమ్, ఎలెక్షన్ సూపరిండెంట్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ మరియు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేసిన మాజీ మంత్రి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామానికి చెందిన కాసారపు కోమరెల్లి గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఉండగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాసారపు కోమ రెల్లి చికిత్స మేరకు నాలుగు లక్షల ఎల్‌ఓసిని అందజేసి ఆపదలో ఉండి అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తికి చేయూతనందించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పలు కుటుంబాలను పరామర్శించడం జరిగింది గ్రామానికి చెందిన నలువాల గంగారం,రాజన్న,శంకర్ ల తల్లి నలువాల లింగవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,అనంతరం అదే గ్రామానికి చెందిన ఈదుల రాములు రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు.వారి వెంట నాయకులు అంకం సతీష్,రమేష్ గంగారం శ్రీను దిలీప్ జగదీష్ కుమార్ రాజు వినోద్ మహేష్ తదితరులు ఉన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు గణిత ఒలంపియాడ్ పరీక్ష..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

హుజరాబాద్ గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకు గణితంలో ఒలంపియాడ్ పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరిచిన మొదటి పదిమంది విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మోడల్



స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ బాలాజీ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ప్రతి సంవత్సరము ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడము, గణితంలో ఒలంపియాడ్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడం అభినందనీయం అని, విద్యార్థులు ఈ డిక్షనరీలను ప్రతిరోజు వాడుతూ మీయొక్క ఇంగ్లీష్ పదజాలాన్ని డెవలప్ చేసుకోగలరని సూచించారు. అనంతరము ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శ్రీ వాలి, సహస్రి, సృజన, వైష్ణవి, మనితేజ, శ్రీ అంజన, అక్షయ్ కుమార్, శరణ్య, అజయ్, నవ్య శ్రీ లను అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మురళి, కవిత, శ్రీనివాస్, సోఫియ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# నాడు గుట్ట, గుడి......

## నేడు ఊరు బాగుకై వస్తున్నాము

## ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

ఎన్నో ఏళ్లుగా సుందరగిరి గ్రామాన్ని అభివృద్ధి చేసి, గ్రామానికి సేవ చేసే భాగ్యం కోసం ఎదిరి చూస్తున్న మాకు ఈ సారి జనరల్ కేటగిరి మహిళ రిజర్వేషన్ రూపం లో అవకాశం వచ్చింది. ఈ సదావకాశం సాక్షాత్తు ఆ కలియుగ దైవం శ్రీ వెంకటరశ్వర స్వామి కల్పించినట్టుగా భావించి సర్పంచ్ పోటీకి రింగు (ఉంగరం) గుర్తుతో బరిలోకి దిగి మీ ఆశీర్వాదముకై బయలేదేరినామని జంగ శిరీష వెంకటరమణ రెడ్డి గార్లు ప్రభాత వార్త



ద్వారా అంటున్నారు. గతం లో ఆలయ చైర్మన్ గా ఉండి స్వామి వారికి, ఆలయ సుందరీకరణకు, స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని రకాలైన శాశ్వత సౌకర్యాలను కల్పించిన ఘనత మీ (గ్రామస్థుల సహకారం తో )ద్వారనే సాధ్యం అయ్యింది. అదే విధంగా సుందరగిరి స్వచ్ఛంద సంస్థ పేరుతో సమిష్టిగా అందరం కలిసి గుట్ట పైకి మెట్ల మార్గం కూడా వేసుకో గలిగాము. మీ అందరి ఆధారాభిమానం తోనే గుడి, గుట్ట కొంత వరకు అభివృద్ధి చేసుకోవడం సాధ్యం అయ్యింది. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో ఊరికి సేవ చేయాలనే లక్ష ్యం తో మీ ముందుకు వస్తున్నాము. మమ్మల్ని ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి సేవ చేసే బాధ్యతను కలిగించాలని రెండు చేతులు జోడించి వేడుకుంటున్నారు జంగ వారి దంపతులు. ఆదరించి, ఆశీర్వదిస్తే సుందరగిరి గ్రామస్థులు గుర్తుంచుకునేలా ప్రజా సేవ చేస్తామని, దీర్ఘ కాలిక ప్రయోజనం కలిగించే అభివృద్ధి పనులు చేస్తామని జంగ శిరీష వెంకటరమణ రెడ్డి గార్లు ప్రజలకు హామీ ఇస్తున్నారు. గత పాలకుల అభివృద్ధి, వారి పాలన గురించి మేము మాట్లాడబోమని, ఈ ఒక్కసారి మాత్రం మాకు అవకాశం ఇస్తే అయిదేళ్ల లో అభివృద్ధి చేసి చూపించి భవిష్యత్తు తరాలకు సుందరగిరి గ్రామాన్ని మండలం లోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా చూపించే విధమైన పరిపాలన అందిచటానికి సిద్ధంగా ఉన్న మాకు గ్రామ ప్రజల ఆశీర్వాదం అందించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని జంగ శిరీష వెంకటరమణా రెడ్డి దంపతులు రెండు చేతులు జోడించి వేడుకుంటున్నారు

# అల్ఫోర్స్ విద్యార్థి జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని, వాటి ద్వారా విద్యార్థులకు ఎన్నో లాభాలు చేకూరుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా



ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు వివిధ క్రీడల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహంతో పాటు వనరులు కల్పించాలని చెప్పారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీలలో అద్భుతంగా ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేస్తూ ప్రోత్సాహాన్ని అందిస్తున్నమన్నారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ప్రత్యేక ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో ఆదిలాబాద్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి10వ తెలంగాణ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి కే. స్వరన్, 10వ తరగతి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా రాష్ట్రస్థాయిలో రజత, కాంస్య పతకాలను గెలుచుకొని త్వరలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రచారం..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్మండలంలో ముంజంపల్లి, చెంజర్ల, పెద్దూరుపల్లి, గంగిపల్లి, కెల్లేడు, పోచంపల్లి, ఊ టూర్, వేగురుపల్లి, లక్షి ్మపూర్, వెల్ది, జగ్గయ్యపల్లి, శ్రీనివాస్ నగర్, రాఘవాపూర్, మానకొండూర్ గ్రామాల్లో శుక్రవారం గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరపున మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి



సత్యనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఆ పార్టీ సర్పంచులు గ్రామాల్లో అరాచకాలు సృష్టించారని ఆరోపించారు. ప్రభుత్వ అసైన్డ్ భూములే కాకుండా ప్రైవేట్ భూములను కబ్జా చేసి అక్రమంగా అమ్ముకున్నారని ఆరోపించారు. కబ్జాకోరులను అవినీతిపరులను పంచాయతీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న వారిని సర్పంచులుగా వార్డు సభ్యులుగా గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మద్యం పట్టుకున్న పోలీసులు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని అన్నారం, ఊటూరు గ్రామాలలో అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు మానకొండూరు ఎస్సై స్వాతి శుక్రవారం తెలిపారు. అన్నారం గ్రామంలో ఓ బెల్ట్ షాప్ లో, మద్యం విక్రయిస్తుండగా 16 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు, అలాగే ఊటూర్ గ్రామంలో ఎన్నికల్లో భాగంగా వార్డ్ అభ్యర్థి మద్యం పంచుతుండగా 11 లీటర్ల మద్యాన్ని, బైకును పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# కరీంనగర్ వార్త

# మానేరు విద్యార్థికి అంతర్జాతీయ ఫిడే రేటింగ్-

## అభినందించిన చైర్మన్ అనంతరెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:

నగరంలోని మానేరు విద్యాసంస్థలకు చెందిన చదరంగ క్రీడాకారుడు ఈగ లిఖిత్ చైతన్య తన చెస్ కేరీర్లోనే అరుదైన ఘనతను సొంతం చేసుకున్నట్లు విద్యాసంస్థల పీఈటీ సిలివేరి మహేందర్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. విజయవాడ కేంద్రంగా ఇటీవల జరిగిన 1800 లోపు




అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చెస్ క్రీడాకారులకు అంతర్జాతీయ ఫిడే చెస్ ఆర్గనైజేషన్ తాజాగా రేటింగ్లను విడుదల చేయగా లిఖిత్ చైతన్య 1503 అంతర్జాతీయ చెస్ రేటింగ్ ను సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి అభినందించారు. అంతర్జాతీయ చెస్ రేటింగ్ క్రీడాకారులతో తలపడి వారిపై విజయం సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్లో చెస్లో ఉన్నత స్థాయికి ఎదుగాలని సూచించారు. విద్యార్థుల మేధస్సుకు చెస్ క్రీడ పదను పెడుతుందన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్ జి సరితారెడ్డి, విశ్వనాథ్ చెస్ అకాడమీ డైరెక్టర్, కోచ్ అంతగిరి రాజేంద్రప్రసాద్, పీఈటీలు తిరుపతి, స్వామి, జహేదాలతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు అభినందించారు.

# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. శుక్రవారం అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లుతో కలిసి ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తో సమీక్షి ంచారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.



# పనిచేసే సర్కారుకు పట్టం కట్టండి...

## మొదటి విడుత ఫలితాలను స్ఫూర్తిగా తీసుకోండి..

## నాగారంలో ఒడితల ప్రణవ్ పిలుపు..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:;;**

రాష్ట్రంలో గురువారం జరిగిన మొదటి విడుత పంచాయితీ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు పట్టం కట్టారని పనిచేసిన ప్రభుత్వానికి అండగా నలిచిరాని, నిన్న వచ్చిన ఫలితాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని ఓటర్ దేవుళ్లు స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి అంటూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందంతో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో అశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి



ప్రణవ్‌బాబు మాట్లాడుతూ ఎప్పుడు ఇచ్చిన మాట తప్పనని, రెండేళ్ల క్రితం ఇదే గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓట్లకోసం మీ వద్దకు వచ్చినప్పుడు గెలిచిన, ఓడిన మీ ఇంటి ముందు మీ బిడ్డగా మీకు నీడలా ఉంటానని ఇచ్చిన మాటకు కట్టుబడి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని పనిచేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి విడుతల వారిగా తన వంతుగా కృషి చేస్తున్నానని ప్రణవ్ అన్నారు. నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి మమత ప్రదీప్ తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామస్తులు డప్పుచప్పుళ్లతో మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. మమతను అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు ఆశీర్వదిస్తున్నారని రాబోయే రోజుల్లో అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను మీ గడపకు చేరే విధంగా తాను కృషి చేస్తానని గ్రామస్తులకు ప్రణవ్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్శురాం రావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టాల పై అవగాహన అవసరం

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

ప్రతి ఒక్కరికి చట్టాల పై అవగాహన అవసరం అని డిసిహెచ్ డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు అనేక రక్షణలు కల్పిస్తుందని అన్నారు. చట్టాల పట్ల అవగాహన ఉండడం వల్ల ప్రజలు వారి హక్కులకు నష్టం వాటిల్లదన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ ఓ డాక్టర్ చందు, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, డాక్టర్ ప్రసాద్ రావు, పలువురు వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు




# హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యం పై ఆందోళన

## -- కడుపులో శిశువు మృతి

## -- సరైన వైద్యం అందించలేదని బాధితుల ఆరోపణ

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**

వైద్య సేవలు సరిగా అందించలేదని, కడుపులో శిశువు మరణించిన విషయాన్ని కూడా గుర్తించలేకపోయారని ఆరోపిస్తూ శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు బాధితులు, వారి కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు. పేదల కోసం ఏర్పాటు చేసిన ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుల కథనం ప్రకారం... కొండపాక గ్రామానికి చెందిన దాట్ల లత అనే గర్భిణీ స్త్రీ ప్రతినెల వైద్య పరీక్షల కోసం



హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి వచ్చేది. ఈనెల 11న ఆమె వెన్ను నొప్పి (బ్యాక్ పెయిన్) వస్తుందని ఆసుపత్రికి వెళ్ళగా, వైద్యులు పరీక్షించి అంతా బాగా ఉందని చెప్పి ఇంటికి పంపించారు. సాయంత్రం వరకు రెండుసార్లు వెన్ను నొప్పి రావడంతో, ఆమె జమ్మికుంటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్ళింది. అక్కడ ఆమె మృతి చెందిన శిశువును ప్రసవించింది. ఆ ప్రైవేట్ ఆసుపత్రి వర్గాలు, మృతి చెందిన శిశువు గత రెండు రోజుల క్రితమే లత కడుపులో మరణించాడని చెప్పడంతో, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల నిర్లక్ష్యంపై శుక్రవారం ఆందోళన చేపట్టారు.

**-- కుటుంబ సభ్యుల ప్రశ్నలు...**

"గర్భిణీ స్త్రీ కడుపులో రెండు రోజుల క్రితమే శిశువు మృతి చెందితే పరీక్ష చేసిన డాక్టర్లు ఎందుకు మాకు తెలియజేయలేదు...? పేదలకు వైద్యం చేయడం పట్ల ఇంత నిర్లక్ష్యం ఎందుకు...? తమకు వైద్య సేవలు అందించిన డాక్టర్ వచ్చి సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని, మరొక వ్యక్తికి ఇలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని వారు హెచ్చరించారు.

**-- ఆసుపత్రి సూపరిండెంట్ స్పందన...**

ఆసుపత్రి ముందు ఆందోళన చేస్తున్న లత కుటుంబ సభ్యులు, బంధువులతో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి మాట్లాడారు. డాక్టర్ మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీ కడుపులో శిశువులు మరణించడానికి అనేక కారణాలు ఉంటాయని తెలిపారు. "ఆమె కడుపులో రెండు రోజుల క్రితం శిశువు మృతి చెందింది అనడం వాస్తవమే. అయితే, కేవలం ప్రభుత్వ ఆసుపత్రిని బదనాం చేసే ఉద్దేశంతోనే వారు ఆరోపణలు చేస్తున్నారు" అని ఆయన అన్నారు.

**-- పోస్టుమార్టంకు అంగీకారం...**

కుటుంబ సభ్యుల సందేహాలు తీరాలంటే మృతి చెందిన శిశువుకు పోస్టుమార్టం నిర్వహిస్తే అసలు విషయం తెలుస్తుందని సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి సూచించారు. దీనికి కుటుంబ సభ్యులు అంగీకరించడంతో, మృతి చెందిన పసి కందును పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి పంపించారు.

# వరి కొయ్యలను పొలంలో కాల్చద్దు-- ఏడిఏ

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

వరి కోతలు పూర్తయిన తర్వాత పొలంలో ఉన్న వరి కొయ్యలను రైతులు కాల్చవద్దని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు గూండా సునీత అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల్ నర్సింగాపూర్ లో రైతు గూడూరి స్వామి రెడ్డి పొలంలో వరి కొయ్యకళ్ళను కాల్చకుండా పొలంలోనే కలియ దున్నడం రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కొయ్యకాల్లను కాల్చటం వల్ల వాతావరణ కాలుష్యమే కాకుండా నేల ఉత్పాదక సామర్థ్యాన్ని కూడా తగ్గించి నేల ఆరోగ్యానికి హాని కలిగే ఆస్కారం ఉంటుందని అన్నారు. వరి కొయ్యకాల్లను నేలలో కలియ దున్నేముందు ఎస్ఎస్పీ లేదా వేస్ట్ డీ కంపోజర్ ను వేసి దున్నినట్లయితే వరి కొయ్యలు తొందరగా మురిగి సేంద్రీయ ఎరువుగా మారి సకాలంలో పంటకు అందే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులకు ఎరువులకయ్యే ఖర్చుని కొంత వరకు తగ్గించుకోవచ్చునని అన్నారు. పిఎస్బి కల్చర్ ను పొడి పెంటలో 7 రోజుల వరకు నీడ ప్రాంతంలో మాగనిచ్చి నాటు వేసే ముందు దమ్ములో దున్నినట్లయితే చౌడు సమస్యని తగ్గించి భూమిలో పేరుకుపోయి ఉన్న భాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నిఖిల్ కుమార్, రైతులు గూడూరు మల్లారెడ్డి, గూడూరు లక్ష్మారెడ్డి, చైతన్య రెడ్డి, మాజీ సర్పంచులు వర్దెల్లి అన్నా రావు, పల్లె వీరయ్య, రాజు, వెంకట రమణా రెడ్డి, సంజీవ రెడ్డి, నారాయణ రెడ్డి, రవీందర్, ఆరే రామచంద్రం, దాట్ల బజార్, కాటిపెల్లి సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

# కేజిబివి కళాశాలలో ఐఓఈ జేఈఈ క్యాంపు ప్రారంభం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ కేజిబివి కళాశాల యందు శుక్రవారం ఐఓఈ భాగంగా జేఈఈ క్యాంపుని డీఈవో గిరిరాజ్ గౌడ్ ప్రారంభించారు. ఈ క్యాంపులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేజిబివి లో ఉన్న పిల్లలు స్క్రీనింగ్ ఎగ్జామ్ ద్వారా



25 మంది పిల్లలు సెలెక్ట్ కావడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా కేజిబివి కమలాపూర్ నందు ఐఓఈ జేఈఈ క్యాంపు కొనసాగుతుంది. ఈ క్యాంపు నందు సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్‌తో క్లాసెస్ కండక్ట్ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా డిఇఓ గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా పిల్లలు భవిష్యత్తులో ఎంతో ప్రయోజనం పొందుతారని అన్నారు. పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకున్నారు. డిఈసిఓ సునీత మాట్లాడుతూ ఈ క్యాంపులో పిల్లలకు అత్యుత్తమమైన సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్ తో క్లాసెస్ కండక్ట్ చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లలు ఈ క్యాంపులో పాల్గొని ప్రయోజనం పొందాలని కోరుకున్నాడు. ఈ క్యాప్ ఇనాగరేషన్ కి డీఈవో గిరిరాజ్ గౌడ్, జిఈసిఓ సునీత, ఎంఇఓ శ్రీధర్, డిఎస్ఓ శ్రీనివాస్ స్వామి, స్పెషల్ ఆఫీసర్ అర్చన, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఈనెల 17వ తేదిన జరగనున్న ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి శ్రీధర్, జిల్లా ఎన్నికల సహాయధికారిని, ఎంపిడివో తూర్పాటి సునీత, ఎంఈఓ బి. శ్రీనివాస్, టిఓటి టి. మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



# కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ పట్టణంలోని పురపాలక కార్యాలయం, బాలికల ఎస్సీ హాస్టల్, ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాంపౌండ్ వాల్ కూల్చివేత పనులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో ఆర్ అండ్ బీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ఎంపిడిఓ కార్యాలయ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టుపల్లి వరకు విద్యుత్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు డిసెంబర్ 16 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి వద్ద అవసరమైన డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రతిపాదనలు అందించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ పాత భవనాలను వెంటనే తొలగించాలని అన్నారు. కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ రమేష్, డి.ఈ. రవికిరణ్, ఏఈ గుణశేఖర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏ ఈ కిషోర్, మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ఆలీమొద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి

**-పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి**

**-అంతర్గాంలో ప్రజలకు అవగాహన**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి కోరారు. గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధి అంతర్గాం మండలంలోని ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడలో పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్‌తో కలిసి సందర్శించి, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు, పోటీ అభ్యర్థులు ఎన్నికల సమయంలో పాటించాల్సిన విషయాలపై వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దన్నారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని హెచ్చరించారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ఎన్నిక చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గానీ, సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని, గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా స్పష్టమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్ఐ వెంకట్ తదితరులున్నారు.

---

# ఆర్జీ వన్ ఏరియా చెక్‌పోస్టుల సమస్యల పరిష్కారానికి చర్చ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ వన్ ఏరియాలోని చెక్‌పోస్టుల వద్ద ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి నాయకులు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌కు సూచించారు. గుర్తింపు సంఘం ఏఐటియుసి ఎస్ అండ్ పి సి డిపార్ట్‌మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకటస్వామి శుక్రవారం జూనియర్ ఇన్‌స్పెక్టర్ చంద్ర శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ గార్డు రాధాకృష్ణులతో కలిసి ఏరియాలోని చెక్‌పోస్టులను పరిశీలించారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఆదేశాల మేరకు గనులు, డిపార్ట్‌మెంట్లపై ఉన్న చెక్‌పోస్టుల సమస్యలను పరిశీలించి, పరిష్కారం కోరారు. పరిశీలన తర్వాత మాట్లాడిన వెంకటస్వామి.. గుర్తింపు సంఘం అభ్యర్థన మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి అన్ని సెక్యూరిటీ పోస్టుల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బందిని అడిగి సమస్యలు తెలుసుకుని, ఆఫీసర్‌తో చర్చించామని అన్నారు. చెక్‌పోస్టులకు ఆధునీకరణలు చేస్తామని సెక్యూరిటీ ఆఫీసర్ స్పష్టం చేశారు. రంగులు వేసి, టైల్స్ పూసి, ప్రతిరోజూ క్లీనింగ్ చేస్తామని.. మైన్స్‌లో సెకండ్ పోస్టులకు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్లను నియమిస్తామని.. అన్ని పోస్టుల్లో ఫర్నిచర్ త్వరగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. లైటింగ్ తక్కువగా ఉన్న పోస్టుల్లో కూడా లైట్లు వేస్తామని, బుష్‌లు కట్టి లిజనింగ్ అనుకూలంగా చేస్తామని చెప్పారు. ఓసిపి5 చెక్‌పోస్టులో బూమ్ బ్యారియర్ ఏర్పాటు చేస్తామని, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు పోస్టుల్లో మొబైల్ పోస్టులు ఏర్పాటు చేస్తామని అంగీకరించారని వెంకటస్వామి ప్రకటనలో పేర్కొన్నారు.

---

# ఓబిసి రిజర్వేషన్లపై ప్రైవేట్ బిల్లుకు మద్దతు ఇవ్వండి

**ఎన్‌డిఎ కూటమి ఎంపీలకు జాతీయ బిసి సంక్షేమ సంఘం**

**ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ విజ్ఞప్తి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఓబిసి రిజర్వేషన్ల సాధనలో భాగంగా బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రామచంద్ర రాజ్యసభలో ప్రవేశపెట్టిన ప్రైవేట్ బిల్లుకు మద్దతుగా ఇండియా కూటమి ఎన్‌డిఎ ఎంపీలను కలిసి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ, మనోజ్ గౌడ్, కోమటిపల్లి రాజేందర్, నర్సింగోజు శ్రీనివాస్ తెలిపారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఓబిసి రిజర్వేషన్ల సాధనలో భాగంగా శుక్రవారం న్యూఢిల్లీలో ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, ఆర్య.కృష్ణయ్య, అంబికా లక్ష్మీనారాయణ, వీర మస్తాన్రావు, వద్దిరాజు రామచంద్రరాజు, పార్థసారది, పాక సత్యనారాయణ, నాగరాజులను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో చట్టం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. దేశ జనాభాలో 80 కోట్లపై పడగలిగిన 80 కోట్ల పైబడి ఓబిసి జనాభాకు మంత్రిత్వ శాఖ లేకపోవడం శోచనీయమని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఓబిసిలకు మంత్రిత్వ శాఖ ఆవశ్యకతపై పార్లమెంటు సభ్యులకు వివరించినట్లు తెలిపారు. బిసి రిజర్వేషన్ల సాధనలో 42 శాతం అమలు కాకపోవడంపై కలత చెంది సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదానాన్ని పార్లమెంటు సభ్యులకు వివరించినట్లు తెలిపారు. పార్లమెంటు సభ్యులు సహకరిస్తే దేశంలో ఓబిసి ఉద్యమం ఉధృతంగా మారి మరో సంపూర్ణ బీసీ విప్లవం రానున్నదని పార్లమెంటు సభ్యులు వివరించినట్లు తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు.



---

## పెద్దపల్లి వార్త

# లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్‌ను శుక్రవారం జిల్లా జడ్జి కుంచాల సునీత, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ ప్రారంభించారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న సేవలపై సూపరింటెండెంట్‌ని జడ్జి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని సేవల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలను వినియోగించుకోవాలన్నారు. డాక్టర్లు వాసుదేవా రెడ్డి, డాక్టర్ సాయి ప్రసాద్, సీనియర్ వైద్యులు, సామంత్, సీనియర్ అసిస్టెంట్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి

**గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో**

జూలపల్లి, ప్రభాతవార్త:





జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రవీందర్ రెడ్డి కి మద్దతుగా శుక్రవారం రోజున ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉంగరం గుర్తుకు ఓటు వేసి రవీందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. గత 10 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. అలాగే రైతులు పండించిన వరి ధాన్యం కటింగ్ చేసి జూలపల్లి మండల రైతులను మోసం చేసిన ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వనిది, వారి నాయకులది అని విమర్శించారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు, సంక్షేమ పథకాల పట్ల, ప్రజలు సంతోషంగా ఉన్నారని అలాగే పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కానీ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఉచిత కరెంట్, సన్న బియ్యం, సన్న వడ్లపై బోనస్, కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు వీటితో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మల్యాల మండలంలో అధిక సర్పంచ్ స్థానాలలో త్రిముఖ పోరు

### మేజర్ పంచాయతీ కైవసానికి భారీగా ఖర్చు?

**మల్యాల, ప్రభాతవార్త** రెండవ విడత ఈనెల 14న జరగనున్న మల్యాల మండలం పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డ్ మెంబర్ల స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం చేశారు, మండలంలో 19 గ్రామాలకు 80 మంది సర్పంచ్ అభ్యర్థులు, 186 వార్డు సభ్యుల స్థానాలకు 480 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు, కాగా, సర్పంచ్ పదవికి అధిక స్థానాలలో త్రిముఖ పోటీ నెలకొంది, మండలంలో 19 గ్రామాలకు గాను మల్యాల మేజర్ పంచాయతీ లో ముగ్గురు అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది, మండలంలోని అతిపెద్ద మేజర్ పంచాయతీ కావడంతో అందరి కన్ను దీనిపైనే ఉంది, సర్పంచ్ కుర్చీ కైవసం చేసుకోవడానికి ఖర్చుకు వెనకాడకుండా , అడ్డగోలుగా డబ్బు, మద్యం, కానుకలు, చందాల రూపంలో కుమ్మరిస్తున్నట్లు తెలిసింది, ఈ స్థానాన్ని ఎలాగైనా సంపాదించాలని తమకున్న అధికార బలాన్ని అంతా వినియోగిస్తున్నట్లు తెలిసింది, మిగిలిన 18 గ్రామాలలో అధిక శాతం త్రిముఖ పోరు జరుగుతుంది, మల్యాల, గుడిపేట, గొల్లపల్లె, మద్దుట్ల, ముత్యంపేట, నూక పల్లి ,రామన్నపేట, రాంపూర్ గ్రామ సర్పంచ్ స్థానాలలో ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉండగా త్రిముఖ పోటీ నెలకొంది, బలవంతపూర్, ఓబులాపూర్, తక్కలపల్లి గ్రామాలలో




చతుర్ముఖ పోరు ఉంది, మానాల, పోతారం, సర్వాపూర్ గ్రామాల్లో సర్పంచ్ పదవులకు ఐదుగురు రంగంలో పోటీ పడుతున్నారు, తక్కలపల్లి, రాజారాం, లంబాడి పల్లి గ్రామాలలో ఆరుగురు అభ్యర్థులు సర్పంచ్ స్థానాల్లో పోటీలో ఉండగా, అత్యధికంగా మేడం పల్లి గ్రామంలో 9 మంది అభ్యర్థులు సర్పంచ్ గా నామినేషన్ వేసి తమ ప్రచారాన్ని ఉధృతం చేశారు, కాగా మండలంలో గొర్రెగుండం గ్రామంలో మాత్రం సర్పంచ్ పదవి కోసం ముఖాముఖి పోటీలో ఉన్నారు,

# నేడే జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

### ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతికి ప్రవేశ పరీక్ష శనివారం నిర్వహిస్తు న్నట్లు నవోదయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లను పూర్తి చేసామని పేర్కొన్నారు విద్యార్థులు తప్పకుండా పరీక్ష సమయానికి ముందుగానే హాజరుకావాలని కోరారు కరీంనగర్ జిల్లాలో 11 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 20,44 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు చేసుకున్నారని జగిత్యాల జిల్లాలో పది పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 2494 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 985 మంది విద్యార్థులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 858 మంది విద్యార్థులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా 19 మంది విద్యార్థులు హన్మకొండ జిల్లాలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా 114 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని మీరందరికి పరీక్ష రాసేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేసామని తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు సమయం దాటిన తర్వాత పరీక్ష హాల్లోకి అనుమతి ఉండదని తెలిపారు

# ఇందిరమ్మ కాలనీలో ఓపెన్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

### గోదావరిఖని ,ప్రభాతవార్త: ....

రామగుండం కార్పొరేషన్ 1వ డివిజన్ ఇందిరమ్మకాలనీలో నెలల తరబడి నిలిచిపోయిన ఓపెన్ డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. గురువారం ఈ పనులను ఎన్టిపిసీ సిఎస్ఆర్ డీజీఎమ్ సుధీర్‌కుమార్ పరిశీలించారు. డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ వివరాలు వెల్లడిస్తూఏడాది క్రితమే సిఎస్ఆర్ నిధులతో 450 మీటర్ల రోడ్డు పూర్తి చేశారు. రోడ్డు పక్కన డ్రైనేజీ నిర్మాణానికి తవ్వకం ప్రారంభించగానే మిషన్ భగీరథ పైప్‌లైన్ బయట పడడంతో, కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ అరుణశ్రీ ఆదేశాల మేరకు పనులు నిలిపివేయాల్సి వచ్చింది. ఆరునెలల విరామం తర్వాత ఇప్పుడు డ్రైనేజీ మార్గాన్ని మార్చి మరో వైపు పనులు ప్రారంభించారు" అని తెలిపారు. నూతన డ్రైనేజీ నిర్మాణానికి అడ్డుగా ఉన్న 11 కేవీ విద్యుత్ స్తంభాల వద్ద తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ఎన్పీడీసీఎల్ అధికారులతో డీజీఎమ్ సుధీర్‌కుమార్ చర్చించారు. డ్రైనేజీ పనులు పునఃప్రారంభం కావడంలో సహకరించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్-కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ అరుణశ్రీ, ఎన్టీపీసీ హెచ్ఆర్ ఏజీఎం బిజయకుమార్ సిక్దార్, సిఎస్ఆర్ అధికారులు, ఎన్పీ డీసీఎల్ సిబ్బందికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సోషల్ మీడియా డివిజన్ ఇంచార్జ్ గుర్రాల మల్లేష్ యాదవ్, ఎన్పీడీసీఎల్ లైన్‌మెన్ పూర్ణచందర్, హరీష్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.





# ఘనంగా రక్షణ పక్షోత్సవాలు

### గోదావరిఖని ,ప్రభాతవార్త: ...

జీడీకే 2 2ఏ ఇంక్లైన్‌లో సింగరేణి స్థాయి 56వ రక్షణ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తనిఖీ కన్వీనర్ శ్రీనాథ్ (సీఎంసీ – కార్పొరేట్) ముఖ్య అతిథిగా హాజరై రక్షణపై ఉద్యోగులకు సూచనలు అందించారు. రక్షణ పట్ల జాగ్రత్తలు పాటించడం, ప్రతి రోజు రక్షణే ప్రధాన ధ్యేయంగా పనిచేయడం అత్యవసరమని తెలిపారు. రక్షణ పట్ల ప్రత్యేక కృషి చేసిన ఉద్యోగులను సత్కరించి బహుమతులు అందించారు. తదనంతరం రక్షణ కమిటీ సభ్యులు భూగర్భంలో పని ప్రదేశాలను పరిశీలించి రక్షణ చర్యలు, జాగ్రత్తలు ఉద్యోగులు ఎలా పాటిస్తున్నారో తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏరియా ప్రధాన అధికారి లలిత్ కుమార్, సేఫ్టీ విభాగం మధుసూదన్, కార్మిక సంఘ ప్రతినిధి పొనగోటి శ్రీనివాస్, మడ్డి ఎల్లయ్య, ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్, ఏజెంట్ రమేష్, గని నిర్వాహకుడు అల్లాఉద్దీన్, స్టాటుటరి నిర్వాహకుడు రమేష్, తనిఖీ కమిటీ సభ్యులు లక్ష్మణ్, రాధాకృష్ణ, అప్సర్ పాషా, కిరణ్ కుమార్, అమర్ నాథ్, శ్రీనివాసరావు, ఆదినారాయణ, రాజన్న, రాజు, సేఫ్టీ అధికారి జాన్సన్, సంక్షేమ అధికారి గణేష్, పిట్ ఇంజనీర్ మల్లేష్, వెంకటేశ్వర్లు, సల్మాన్ ఖాన్, కుమారస్వామి, వెంకట్రావు, ఫిట్ శాఖ పొన్నాల వెంకటయ్య, కారం పొడి వెంకన్న, వర్క్‌మెన్ పరిశీలకులు, సంఘ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.





చొప్పదండి వార్త

# ఎన్నికల కోడ్ ముగిసేదాకా ఊరేగింపులు చేయరాదు

### ఎస్సై నరేష్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** ఎన్నికల కోడ్ ముగిసేదాక ఎలాంటి ఊరేగింపులు గాని సంబరాలు గాని చేయరాదని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు ఎన్నికలను మొదటి రెండవ మూడవ విడుదలుగా నిర్వహిస్తున్నందున మూడు విడుదల ఎన్నికలు పూర్తి అయ్యేదాకా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు గెలిచిన అభ్యర్థులు ఊరేగింపులుగాని బాణసంచ కాల్చడం గాని డీజే సౌండ్లు వాడడం గాని చేయరాదని తెలిపారు జిల్లాలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈనెల 17న మూడో విడత ఎన్నికలు ఉన్నాయని అవి పూర్తయ్య వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు గెలిచిన అభ్యర్థులు తప్పకుండా పాటించాలని కోరారు

# సర్పంచ్ దంపతులను సన్మానించిన జమా మజీద్ కమిటీ సభ్యులు

### చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామ సర్పంచ్గా నూతనంగా ఎన్నికైన కర్రె ప్రేమలత శ్రీనివాస్ దంపతులను రుక్మాపూర్ జమా మజీద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న మాజీ ఆప్షన్ నెంబర్ మహమ్మద్ జహీరుద్దీన్ సోనీ ఫ్లెక్సీ నిర్వాహకులు మహమ్మద్ హనీఫ్ మహమ్మద్ ఆఫీస్ జమా మజీద్ అధ్యక్షులు కాజామీయా దస్తగిరి సలీం పలువురుమతపెద్దలు పాల్గొన్నారు

# సర్పంచ్ గా గెలిపిస్తే రు.30 లక్షలు జిపి కి విరాళం..

### బాండ్ పేపర్ హామీ, జిపి పేరు మీద చెక్కు...

### సర్పంచ్ అభ్యర్థి మధుసూదన్ రావు..



**మానకొండూర్ ప్రభాతవార్త,** మానకొండూరు మండలం వెల్ది గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థి కోరు కంటి మధుసూదన్ రావు గెలిపిస్తే రు. 30 లక్షల రూపాయలను గ్రామ అభివృద్ధి కోసం జిపి అకౌంట్లో వేస్తానని బాండ్ పేపర్ హామీ పత్రం చెక్కు రాసిస్తూ అందజేస్తున్నానని హామీ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఎన్నికల పేరుతో డబ్బును వృధా చేయవద్దని గ్రామ అభివృద్ధికి ఉపయోగపడాలన్నదే తమ లక్ష్యం అని సర్పంచ్ అభ్యర్థి మధుసూదన్ రావు తెలిపారు. ఎన్నికల పేరుతో ఓటర్లను ఆకట్టుకునేందుకు మద్యం, విందు గిఫ్ట్ ల పేరుతో ఆర్భాటాలు చేయకుండా గ్రామ అభివృద్ధికి ప్రతి పైసా ఉపయోగపడాలన్నదే తన లక్ష్యమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల సంక్షేమం కోసం పాటుపడతామన్నారు. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే సంకల్పం అన్నారు. తన పుట్టిన ఊరికి సేవ చేయాలన్నదే లక్ష్యమన్నారు. ఎన్నికల్లో ప్రజలను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు రుణపడి ఉంటానని హామీ ఇచ్చారు.

# మల్యాల మండలంలో అధిక సర్పంచ్ స్థానాలలో త్రిముఖ పోరు

### మేజర్ పంచాయతీ కైవసానికి భారీగా ఖర్చు?

**మల్యాల, ప్రభాతవార్త** రెండవ విడత ఈనెల 14న జరగనున్న మల్యాల మండలం పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డ్ మెంబర్ల స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం చేశారు, మండలంలో 19 గ్రామాలకు 80 మంది సర్పంచ్ అభ్యర్థులు, 186 వార్డు సభ్యుల స్థానాలకు 480 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు, కాగా, సర్పంచ్ పదవికి అధిక స్థానాలలో త్రిముఖ పోటీ నెలకొంది, మండలంలో 19 గ్రామాలకు గాను మల్యాల మేజర్ పంచాయతీ లో ముగ్గురు అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది, మండలంలోని అతిపెద్ద మేజర్ పంచాయతీ కావడంతో అందరి కన్ను దీనిపైనే ఉంది, సర్పంచ్ కుర్చీ కైవసం చేసుకోవడానికి ఖర్చుకు వెనకాడకుండా , అడ్డగోలుగా డబ్బు, మద్యం, కానుకలు, చందాల రూపంలో కుమ్మరిస్తున్నట్లు తెలిసింది, ఈ స్థానాన్ని ఎలాగైనా సంపాదించాలని తమకున్న అధికార బలాన్ని అంతా వినియోగిస్తున్నట్లు తెలిసింది, మిగిలిన 18 గ్రామాలలో అధిక శాతం త్రిముఖ పోరు జరుగుతుంది, మల్యాల, గుడి పేట, గొల్లపల్లె, మద్దుట్ల, ముత్యంపేట, నూక పల్లి ,రామన్నపేట, రాంపూర్ గ్రామ సర్పంచ్ స్థానాలలో ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉండగా త్రిముఖ పోటీ నెలకొంది, బలవంతపూర్, ఓబులాపూర్, తక్కలపల్లి గ్రామాలలో



చతుర్ముఖ పోరు ఉంది, మానాల, పోతారం, సర్వాపూర్ గ్రామాల్లో సర్పంచ్ పదవులకు ఐదుగురు రంగంలో పోటీ పడుతున్నారు, తక్కలపల్లి, రాజార్నా, లంబాడి పల్లి గ్రామాలలో ఆరుగురు అభ్యర్థులు సర్పంచ్ స్థానాల్లో పోటీలో ఉండగా, అత్యధికంగా మేడం పల్లి గ్రామంలో 9 మంది అభ్యర్థులు సర్పంచ్ గా నామినేషన్ వేసి తమ ప్రచారాన్ని ఉదృతం చేశారు, కాగా మండలంలో గొర్రెగుండం గ్రామంలో మాత్రం సర్పంచ్ పదవి కోసం ముఖాముఖి పోటీలో ఉన్నారు,

# నేడే జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

### ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతికి ప్రవేశ పరీక్ష శనివారం నిర్వహిస్తు న్నట్లు నవోదయ విద్యాలయ ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి తెలిపారు ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లను పూర్తి చేసామని పేర్కొన్నారు విద్యార్థులు తప్పకుండా పరీక్ష సమయానికి ముందుగానే హాజరుకావాలని కోరారు కరీంనగర్ జిల్లాలో 11 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 20,44 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు చేసుకున్నారని జగిత్యాల జిల్లాలో పది పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 2494 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 985 మంది విద్యార్థులు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 858 మంది విద్యార్థులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా 19 మంది విద్యార్థులు హన్మకొండ జిల్లాలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా 114 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని మీరందరికి పరీక్ష రాసేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేసామని తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు సమయం దాటిన తర్వాత పరీక్ష హాల్లోకి



అనుమతి ఉండదని తెలిపారు

# ఇందిరమ్మ కాలనీలో ఓపెన్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**గోదావరిఖని ,ప్రభాతవార్త: ....**

రామగుండం కార్పొరేషన్ 1వ డివిజన్ ఇందిరమ్మకాలనీలో నెలల తరబడి నిలిచిపోయిన ఓపెన్ డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. గురువారం ఈ పనులను ఎన్టిపిసీ సిఎస్ఆర్ డీజీఎమ్ సుధీర్‌కుమార్ పరిశీలించారు. డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ వివరాలు వెల్లడిస్తూఏడాది క్రితమే సిఎస్ఆర్ నిధులతో 450 మీటర్ల రోడ్డు పూర్తి చేశారు. రోడ్డు పక్కన డ్రైనేజీ నిర్మాణానికి తవ్వకం ప్రారంభించగానే మిషన్ భగీరథ పైప్‌లైన్ బయట పడడంతో, కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ అరుణశ్రీ ఆదేశాల మేరకు పనులు నిలిపివేయాల్సి వచ్చింది. ఆరునెలల విరామం తర్వాత ఇప్పుడు డ్రైనేజీ మార్గాన్ని మార్చి మరో వైపు పనులు ప్రారంభించారు" అని తెలిపారు.నూతన డ్రైనేజీ నిర్మాణానికి అడ్డుగా ఉన్న 11 కేవీ విద్యుత్ స్తంభాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్పీడీసీఎల్ అధికారులతో డీజీఎమ్ సుధీర్‌కుమార్ చర్చించారు.డ్రైనేజీ పనులు పునఃప్రారంభం కావడంలో సహకరించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్



ఠాకూర్, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్–కార్పొరేషన్ ఇన్‌చార్జ కమిషనర్ అరుణశ్రీ, ఎన్టీపీసీ హెచ్ఆర్ ఏజీఎం బిజయ్‌కుమార్ సిక్దార్, సిఎస్ఆర్ అధికారులు, ఎన్పీ డీసీఎల్ సిబ్బందికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో సోషల్ మీడియా డివిజన్ ఇంచార్జ్ గుర్రాల మల్లేష్ యాదవ్, ఎన్పీడీసీఎల్ లైన్‌మెన్ పూర్ణచందర్, హరీష్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షణ పక్షోత్సవాలు

**గోదావరిఖని ,ప్రభాతవార్త: ...**

జీడీకే 2 2ఏ ఇంక్లైన్‌లో సింగరేణి స్థాయి 56వ రక్షణ పక్షోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తనిఖీ కన్వీనర్ శ్రీనాద్ (సీఎంసీ – కార్పొరేట్) ముఖ్య అతిథిగా హాజరై రక్షణపై ఉద్యోగులకు సూచనలు అందించారు. రక్షణ పట్ల జాగ్రత్తలు పాటించడం, ప్రతి రోజు రక్షణే ప్రధాన ధ్యేయంగా పనిచేయడం అత్యవసరమని తెలిపారు. రక్షణ పట్ల ప్రత్యేక కృషి చేసిన ఉద్యోగులను సత్కరించి బహుమతులు అందించారు.తదనంతరం రక్షణ కమిటీ సభ్యులు భూగర్భంలో పని ప్రదేశాలను పరిశీలించి రక్షణ చర్యలు, జాగ్రత్తలు ఉద్యోగులు ఎలా పాటిస్తున్నారో తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏరియా ప్రధాన అధికారి లలిత్ కుమార్, సేఫ్టీ విభాగం మధుసూదన్, కార్మిక సంఘ ప్రతినిధి పొనగోటి శ్రీనివాస్, మడ్డి ఎల్లయ్య, ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్, ఏజెంట్ రమేష్, గని నిర్వాహకుడు అల్లాఉద్దీన్, స్టాటుటరి నిర్వాహకుడు రమేష్, తనిఖీ కమిటీ సభ్యులు లక్ష్మణ్, రాధాకృష్ణ, అప్సర్ పాషా, కిరణ్ కుమార్, అమర్ నాథ్, శ్రీనివాసరావు, ఆదినారాయణ, రాజన్న, రాజు, సేఫ్టీ అధికారి జాన్సన్, సంక్షేమ అధికారి గణేష్, పిట్ ఇంజనీర్ మల్లేష్, వెంకటేశ్వర్లు, సల్మాన్ ఖాన్, కుమారస్వామి, వెంకట్రావు, ఫిట్ శాఖ పొన్నాల వెంకటయ్య, కారం పొడి వెంకన్న, వర్క్‌మెన్ పరిశీలకులు, సంఘ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.





# చొప్పదండి వార్త



## ఎన్నికల కోడ్ ముగిసేదాకా ఊరేగింపులు చేయరాదు

### ఎస్సై నరేష్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** ఎన్నికల కోడ్ ముగిసేదాక ఎలాంటి ఊరేగింపులు గాని సంబరాలు గాని చేయరాదని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు ఎన్నికలను మొదటి రెండవ మూడవ విడుదలుగా నిర్వహిస్తున్నందున మూడు విడుదల ఎన్నికలు పూర్తి అయ్యేదాకా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు గెలిచిన అభ్యర్థులు ఊరేగింపులుగాని బాణసంచ కాల్చడం గాని డీజే సౌండ్లు వాడడం గాని చేయరాదని తెలిపారు జిల్లాలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈనెల 17న మూడో విడత ఎన్నికలు ఉన్నాయని అవి పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు గెలిచిన అభ్యర్థులు తప్పకుండా పాటించాలని కోరారు



## సర్పంచ్ దంపతులను సన్మానించిన జమా మజీద్ కమిటీ సభ్యులు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామ సర్పంచ్గా నూతనంగా ఎన్నికైన కర్రె ప్రేమలత శ్రీనివాస్ దంపతులను రుక్మాపూర్ జమా మజీద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న మాజీ ఆప్షన్ నెంబర్ మహమ్మద్ జహీరుద్దీన్ సోనీ ఫ్లెక్సీ నిర్వాహకులు మహమ్మద్ హనీఫ్ మహమ్మద్ ఆఫీస్ జమా మజీద్ అధ్యక్షులు కాజామీయా దస్తగిరి సలీం పలువురుమతపెద్దలు పాల్గొన్నారు

## సర్పంచ్ గా గెలిపిస్తే రు.30 లక్షలు జిపి కి విరాళం..

### బాండ్ పేపర్ హామీ, జిపి పేరు మీద చెక్కు...

### సర్పంచ్ అభ్యర్థి మధుసూదన్ రావు..

**మానకొండూర్ ప్రభాతవార్త,** మానకొండూరు మండలం వెల్ది గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థి కోరు కంటి మధుసూదన్ రావు గెలిపిస్తే రు. 30 లక్షల రూపాయలను గ్రామ అభివృద్ధి కోసం జిపి అకౌంట్లో వేస్తానని బాండ్ పేపర్ హామీ పత్రం చెక్కు రాసిస్తూ అందజేస్తున్నానని హామీ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఎన్నికల పేరుతో డబ్బును వృధా చేయవద్దని గ్రామ అభివృద్ధికి ఉపయోగపడాలన్నదే తమ లక్ష్యం అని సర్పంచ్ అభ్యర్థి మధుసూదన్ రావు




తెలిపారు. ఎన్నికల పేరుతో ఓటర్లను ఆకట్టుకునేందుకు మద్యం, విందు గిఫ్ట్ ల పేరుతో ఆర్భాటాలు చేయకుండా గ్రామ అభివృద్ధికి ప్రతి పైసా ఉపయోగపడాలన్నదే తన లక్ష్య మన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల సంక్షేమం కోసం పాటుపడతామన్నారు. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే సంకల్పం అన్నారు. తన పుట్టిన ఊరికి సేవ చేయాలన్నదే లక్ష్య మన్నారు. ఎన్నికల్లో ప్రజలను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు రుణపడి ఉంటానని హామీ ఇచ్చారు.

# అకారణంగా చేయి చేసుకున్న సిఐపై చర్యలు తీసుకోవాలి

## మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్

మంథని ప్రభాతవార్త:

తనపై అకారణంగా చేయి చేసుకున్న మంథని సిఐ రాజు పై చర్య తీసుకోవాలని లక్కేపూర్ మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్ అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై కూర కోటేష్ తన అనుచరులతో దాడి చేశారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎలాంటి విచారణ చేయకుండా మంథని సిఐ రాజు కూర కోటేష్ చెప్పిన మాటలు విని మా గ్రామం తోట గోపయ్య పల్లెకు వచ్చి గ్రామస్తుల అందరి ముందు దుర్భాషలాడుతూ నాపై నా కుమారుడిపై గ్రామస్తులు చూస్తుండగానే చేయి చేసుకున్నాడనీ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో జరిగిన గొడవపై ఎలాంటి విచారణ జరపకుండా నిజా నిజాలు ఏమిటో తెలుసుకోకుండా రౌడీ షీటర్ అయిన కూర కోటేష్ కు అనుకూలంగా వ్యవహరించారని పర్వతాలు యాదవ్ ఆరోపించారు. నా 20 సంవత్సరాల రాజకీయ జీవితంలో పలుమార్లు ఎంపీటీసీగా గ్రామ సర్పంచ్ గా ఎన్నికై లక్కెపూర్ గ్రామానికి ఎంతో సేవ చేశానని ఈరోజు వరకు చుట్టుపక్క గ్రామాల్లో నాకున్న మంచి పేరు నా రాజకీయ ఎదుగుదలను మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో ముందుకెళ్లుతున్న తరుణంలో అది చూసి ఓర్వలేక రౌడీ షీటర్ కూర కోటేష్ నన్ను అంతమొందించేందుకు రెక్కి నిర్వహించి నేను తోటగోపయ్యపల్లకి వెళుతుండగా మార్గం మధ్యలో కారు అడ్డంపెట్టి నన్ను అంతమొందించే



ప్రయత్నం చేశాడని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికైనా పోలీసులు విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తనకు న్యాయం జరగకుంటే మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తానన్నారు. ఈ సందర్భంగా లెక్కేపూర్ గ్రామస్తులు మాట్లాడుతూ పర్వతాలు యాదవ్ మా లక్కేపూర్ గ్రామానికి ప్రచారానికి రాలేదన్నారు. స్థానిక సంస్థల ఎలక్షన్ లో ప్రచారం కోసం మా గ్రామానికి పర్వతాలు యాదవ్ రాలేదని లక్కేపూర్ గ్రామస్తులు గ్రామ పెద్దలు పర్వతాలు మద్దతుగా వచ్చి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేష్, మైనార్టీ నాయకుడు ఎండి సల్మాన్, దూడపాక రాజయ్య, మంథని మల్లయ్య, నాంపల్లి బాలయ్య, మిట్ట రాజయ్య, తొగరి రాజీర్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో హస్తం గెలుపు కోసం... అన్ని తానై

## 15 గ్రామ పంచాయతీలకు 11 స్థానాలు హస్తం కైవసం

ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం అన్ని త్మానె ముందుండి కృషి చేశారు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం. ముత్తారం మండలంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు దిశా నిర్దేశంతో ఆయన అన్ని త్మానె ముందుండి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ మంత్రి శ్రీధర్‌బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుల సూచనలతో పలువురు అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ పక్షాన బలపరుస్తూ మండలంలో అధిక స్థానాలను చొప్పరి సదానందం గెలిపించారు. కాగా మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 11 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సహకారంతో ఈ ఘనత కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం దక్కుతుందని పలువురు ప్రశంసిస్తున్నారు. మండలంలోని కేశనపల్లి గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి జడ్పిటిసి పదవులను అలంకరించి ప్రస్తుతం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా చొప్పరి సదానందం కొనసాగుతూ ముత్తారం మండలంలో కీలక నాయకునిగా వ్యవహరిస్తున్నారు.

# కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల ఓట్ల లెక్కింపుపై విచారణ జరపాలి

## కాకర్లపల్లి సర్పంచ్ అభ్యర్థి మెండే రాజయ్య

మంథని రూరల్ ప్రభాతవార్త:



కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల ఓట్ల లెక్కింపు అక్రమాల పై విచారణ జరపాలని సర్పంచ్ అభ్యర్థి మెండే రాజయ్య తెలిపారు.ఓట్ల లెక్కింపు అక్రమల పై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలన్నారు.శుక్రవారం మంథని ఆర్డీఓ, ఎంపీడీఓలకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేశాను.నిన్న అనగా గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికలు జరిగాయి.ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించలేదు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏక పక్షంగా నిర్వహించినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు క్రమంలో తనకు ప్రత్యర్థి కన్నా ఆధానంగా ఒక్క ఓటు (1) రావడం జరిగింది. గెలుపు తనకు అని చెప్పి వెంటనే బయటికి వెళ్లి ఫోన్ లో మాట్లాడి ఈ యొక్క ఓటు చెల్లదని చెప్పడం జరిగింది. డ్రా కు ఆర్ఓ కారణమాయ్యడు. అభ్యర్థులకు సమయం ఇవ్వకుండా రాత్రి అవుతుంది. మేము వెళ్ళాలని చెప్పి అఘామేఘాల మీద అభ్యర్థులను ఒత్తిడి గురి చేసి అయోమయానికి గురి చేసి డ్రా కొరకు దరఖాస్తు రాయించు కొని సంతకాలు తీసుకోవడం జరిగింది. డ్రా చిట్టీలు మడతలు మడతలు గా తయారు చేయడం వలన రెండు చిట్టి లు అత్తుకొని ఉండి తీస్తుండగా రావడం తో చిట్టీల మీద అనుమానాలు ఉన్నాయి.తర్వాత చిట్టీలను రౌండ్ రోల్ చేయకుండా ఒక్క దాని పై ఒక్కటి పెర్చడం వలన ఏ చిట్టీ తీసిన ఒక్క అభ్యర్థి నెంబర్ ఉండడం వలన ప్రత్యర్థి అభ్యర్థి కి చిట్టీ వెళ్లడంతో తనకు అన్యాయం జరిగినట్లు తెలిపారు. ఇట్టి చిట్టీలను కూడా డబ్బాలో ట్రేలో పెట్టి నామ మాత్రంగా తిప్పి డ్రా తీశాడు. రిటర్నింగ్ అధికారి ఏక పక్షం గా తమకు సమయం ఇవ్వకుండా ఒక్క ఓటు (1)తో గెలిచామని చెప్పి తీరా సమయానికి డ్రా కు కారణమాయ్యడు. కావున కాకర్లపల్లి సర్పంచ్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమగ్రమైన విచారణ జరిపి ఆ ఒక్క (1) ఓటు ను పరిగణలోనికి తీసుకోని తన గెలుపుకు సహకరించి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలరు. తను పెట్టుకున్న కౌంటింగ్ ఏజెంట్ ను లోపలికి రానివ్వకుండా అడ్డుకున్నట్లు సర్పంచ్ అభ్యర్థి మెండే రాజయ్య మంథని ఆర్డీఓ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలీసుల కవాతు

బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 12

నిత్యం ప్రజల శాంతి భద్రతలను కాపాడటమే లక్ష్యంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీస్ అధికారులు 24 గంటలు పనిచేస్తారని సిఐ రవికుమార్ అన్నారు.శుక్రవారం బయ్యారం మండల కేంద్రం, సింగారం గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పోలీస్ కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరపాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. .ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్సై తిరుపతి,గార్ల ఎస్సై సాయికుమార్, గార్ల సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది ఏఎస్సైలు,హెడ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## గ్రామ ప్రజల తీర్పును స్వీకరిస్తా

-కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

-ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూస్తా

-కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నూనెటి కృష్ణ

ముత్తారం, ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ముత్తారం గ్రామ ప్రజలు ఇచ్చిన తీర్పును స్వీకరిస్తానని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నూనెటి కృష్ణ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపోటములు సహసమని, ఓడిపోయినప్పటికీ ప్రజా క్షేత్రంలో ఉంటూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తన గెలుపు కోసం ఎంతో కృషి చేశారని, కానీ అనివార్య కారణాల వల్ల తాను ఓటమి చెందానని, ఓటమి గల కారణాలను విశ్లేషించి, జరిగిన తప్పులను సరిదిద్దుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పోతూ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతానని అన్నారు. తనకు 813 ఓట్లు వేసిన ప్రజలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల విజయం

మంథని ప్రభాతవార్త;



మంథని మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ గా గెలవడం పట్ల మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ప్రజల విజయమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వంలో ప్రజల విజయమని ఆయన తెలిపారు. తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారని ఆయన తెలిపారు, కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం ఉంచి గెలిపించినందుకు ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ఎస్సై ప్రవీణ్ కుమార్

ప్రభాత వార్త,చిన్న గూడూరు,డిసెంబర్ 12

గ్రామాలలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని చిన్న గూడూరు ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు పోలీసు శాఖ తరపున అన్ని ఏర్పాటు చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపాడు.ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎవరు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని ఎన్నికల నిబంధనలను ఎవరు అయినా ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు.

# రామగుండం అభివృద్ధి పనుల పరిశీలన

### లక్ష్మీనగర్-మేదరి బస్తీ రహదారి పనుల్లో నాయకుల నాణ్యతా తనిఖీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం అభివృద్ధి ప్రజల ఆకాంక్ష అని, అదే దిశగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లక్ష్యపథంలో రామగుండం నవనిర్మాణం సాగుతున్నదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. స్థానిక లక్ష్మీనగర్‌లోని రీగల్ షూ మార్ట్ నుంచి మేదరి బస్తీ వరకు జరుగుతున్న నూతన రహదారి నిర్మాణ పనులను శుక్రవారం పార్టీ నాయకులు పరిశీలించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచనల మేరకు, మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కోదండరామాలయం చైర్మన్ గట్ల రమేష్, మాజీ కార్పొరేటర్ ఎం.డి. ముస్తఫ పనుల పురోగతిని పరిశీలించారు. అధికారులు, కాంట్రాక్టర్, సూపర్వైజర్‌లతో కలిసి రహదారి నాణ్యత, పనుల వేగం, ప్రజలకు కలగవచ్చే ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. వ్యాపారులు, స్థానికులకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, కరెంటు స్తంభాలు, డ్రైనేజీలు మరియు ఇతర నిర్మాణాలకు హాని కలగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పరిశీలనలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్, పూసాల శ్రీనివాస్, రాపెల్లి కార్తీక్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు

# కస్టమర్ల నమ్మకాన్ని చూరగొన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

### పెద్దపల్లి బ్రాంచి మేనేజర్ అరుణ్
### ఘనంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
### బ్రాంచి వార్షికోత్సవ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లిలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనతి కాలంలోనే కస్టమర్ల నమ్మకాన్ని చూరగొందని బ్రాంచి మేనేజర్ కొటపల్ల అరుణ్ అన్నారు. శుక్రవారం బ్రాంచి మొదటి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసిన ఆయన మాట్లాడుతూ, బ్రిటీష్ పాలకులను ఎదురించి వ్యవస్థాపకులు సొరబ్జీ పోచఖానావాలా 1911లో దేశంలో స్థాపించిన మొట్టమొదటి స్వదేశీ బ్యాంకుగా నిలిచి కోట్లాదిమంది భారతీయులకు బ్యాంకు సేవలు విస్తరించాయన్నారు. తమవద్ద సేవింగ్స్, కరెంటు అకౌంట్లు కలిగిన కస్టమర్లకు నాణ్యమైన సేవలందిస్తున్నామని స్పష్టం చేశారు. అతితక్కువ వడ్డీతో బంగారు ఆభరణాలపై రుణాలు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



పెద్దపల్లి ప్రజలు సెంట్రల్ బ్యాంకు సేవలను అందిపుచ్చుకోవాలని అరుణ్ కోరారు. వేడుకల్లో బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జంకి నరేష్, పట్టణానికి చెందిన ప్రముఖులు వేముల రాం మూర్తి, నార్ల ప్రకాష్, దేవేందర్ సింగ్, రాజగట్టు, రాజ్ కుమార్, వంగల రవీందర్, సిబ్బంది తొర్లికొండ వినయ్, కత్తి చైతన్య, సజ్జనపు సతీష్, గాజర్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# యోనో అప్ పేరుతో
# రూ.3.07 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

ధర్మపురి ,ప్రభాతవార్త

యోనో ఆప్ పేరుతో ధర్మపురి చెందిన ఒ వేద పండితుడికి సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్ చేసి రూ.3.07 లక్షలు కాజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి చెందిన కొరిడె చంద్రశేఖర్ కు సైబర్ నేరగాళ్ల నుండి పలుమార్లు ఫోన్ కాల్ రావడంతో చివరిసారిగా ఫోన్ లిఫ్ట్ చేశాడు. సైబర్ నేరగాళ్లు అని భావించని చంద్రశేఖర్ బ్యాంకు ఖాతా గురించి వివరాలు అడిగి, యోనో యాప్ పనిచేయడం లేదని, అందుకు తాము పంపించే లింకును ఓపెన్ చేసి ఆధార్ కార్డ్ వివరాలు పొందుపరచాలని సదరు సైబర్ నేరగాళ్లు వివరించారు. వారి మాటలు నమ్మిన చంద్రశేఖర్ లింకును ఓపెన్ చేసి ఇన్స్టాల్ చేయగానే తన బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.3.07 లక్షలు డెబిట్ అయినట్టు మెసేజ్ వచ్చింది. తన డబ్బులు పోయినట్టు గమనించిన ఆయన వెంటనే పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు.

# రేపటి ఎన్నికలకు
# అన్ని ఏర్పాట్లు పూర్తి

ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ మండలంలో రేపు జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మండల పరిధిలో మొత్తం 25 పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, వల్లభి మేజర్ పంచాయితీ ఏకగ్రీవం కావడంతో మిగిలిన 24 పంచాయతీలలోనే ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ ప్రక్రియ రేపు ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, అవసరమైన సామగ్రి పంపిణీ, భద్రతా బందోబస్తు వంటి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలింగ్ జరిగేందుకు ప్రతి కేంద్రంపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రచారం ముగియడంతో అభ్యర్థులు, పార్టీ నాయకులు ఇప్పుడు ఓటర్ల తీర్పు కోసం ఎదురు చూస్తుండగా.. రేపటి పోలింగ్, లెక్కింపు పై మండలవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## 4 న స్వరసుధ పసందైన రోజు

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త:

మధుర గాయకుడు ఘంటసాల 103వ జయంతిని పురస్కరించుకొని స్వరసుధ మ్యూజిక్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఖిపసందైన రోజుఖిశీర్షికన సినీ గానార్చన జరుగుతుందని సంస్థ అధ్యక్షుడు కొమర్రాజు మాధవరావు తెలిపారు.

# కూరగాయల మార్కెట్‌పై
# అవగాహన సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం కూరగాయల మార్కెట్





అవగాహన సదస్సును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు కూరగాయల గురించి అవగాహన కల్పించేందుకు పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోడల్ కూరగాయల మార్కెట్ ఆకట్టుకుంది. చిన్నారులు వివిధ వేషధారణల్లో పాల్గొని సరసమైన ధరలకు కూరగాయలు అమ్ముతూ మార్కెట్ వాతావరణాన్ని మరింత చక్కగా ప్రతిబింబించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల్లో సామాజిక అవగాహన పెంచేందుకు ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు మా కృష్ణవేణి విద్యాసంస్థల్లో కొనసాగుతున్నాయి. బాలలలో నేర్చుకునే ప్రక్రియను ఆచరణాత్మకంగా మార్చడం మా సంస్థ ప్రత్యేకత" అని తెలిపారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో పోషకులు హాజరై చిన్నారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని డైరెక్టర్ అభినందించారు.

ధర్మపురి వార్త

# స్వేచ్ఛగా ఓటు హక్కు
# వినియోగించుకోవాలి

### సి ఐ రామ్ నరసింహారెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ధర్మపురి సిఐ రామనారసింహారెడ్డి అన్నారు. మూడవ విడత జరగనున్న గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి సిఐ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు సమస్యాత్మక గ్రామమైన గుంజపడుగులో పోలీసులు శుక్రవారం గ్రామ లోని వీధుల లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామ్ నరసింహారెడ్డి మాటాల్డుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును స్వచ్ఛందంగా స్వేచ్ఛాయుత వాతావరణం లో వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గొల్లపెల్లి, వెల్గటూర్, ధర్మపురి, బుగ్గారం ఎస్సైలు కృష్ణ సాగర్ రెడ్డి, ఉదయ్ కుమార్, మహేష్, సతీష్, ధర్మపురి ఎస్సై 2 రవీంద్ర కుమార్ సర్కిల్ మరియు సర్కిల్ ,స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన నియామకం

ధర్మపురి, ప్రభాతవార్త





ధర్మపురి మండల శాఖ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గా అయ్యోరి రాజేష్, ధర్మపురి పట్టణ శాఖ కన్వీనర్‌గా బందారి రంజిత్‌లను నియమించినట్టు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా నియమించబడిన రాజేష్, రంజిత్ లు పేర్కొన్నారు.

## షాపులు కోల్పోయిన వారి అభ్యంతరాలు స్వీకరణ

### మున్సిపల్ కమిషనర్ స్పందన

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**పాత బస్టాండ్ లో గతంలో నిర్వహించి నిజమైన వ్యాపారుల వద్ద నుండి అభ్యంతరాలు స్వీకరించబడునని మున్సిపల్ కమిషనర్ స్పందన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు

# పశువైద్య ఉప కేంద్రాన్ని అకస్మిక తనిఖీ
# చేసిన డివిహెచ్ఓ



**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ పొలాస పశువైద్య ఉప కేంద్రాన్ని జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బొల్లం ప్రకాష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికతో పాటు వివిధ రికార్డులను పరిశీలించారు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు పశువైద్య ఉపకేంద్రం ఆవరణలో శుభ్రత పాటించడంతో సంతృప్తి చెందారు వెంట స్థానిక వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

# అయ్యో పాపం.. ఆ ఒక్క ఓటు..

**మేమేమి చేసాము పాపం..**
**మమ్మల్ని ఎందుకు వరించలేదు.. విజయం..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:






సృష్టిలోని మూడు కోట్ల జీవరాసులలో.. కోతికైన గీత చక్కగుండాలి అంటారు పెద్దలు. ఇక్కడ కలియుగ రాజకీయ రణరంగంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో.. ఓటు ఆ భగవంతుని వజ్రయుదానికన్న శక్తివంతమైనదని ఓటు రాజ్యాలను.. రాజ్యాధికారాలను శాసిస్తుందని ఇక్కడ ఋజువైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్వేచ్ఛపూరిత వాతవారణంలో ఎన్నికలను విడుతల వారిగా గట్టి భద్రత ఏర్పాట్ల మధ్య పౌరుని ఓటుకు ఎక్కడ భంగం వాటిల్లకుండా అత్యంత కట్టుదిట్టంగా నిర్వహిస్తుంది అనడంలో గురువారం జరిగిన మొదటి విడుత పంచాయితీ ఎన్నికలు నిలువెత్తు దర్పణంగా నిలిచాయి. రాష్ట్రంతో పాటు కరీంనగర్ జిల్లాలోని అనేక ప్రాంతాలలో అటు వార్డు సభ్యులు, ఇటు సర్పంచ్ పోటీ చేసిన అభ్యర్థులు వీరికి ఆయా రాజకీయ పార్టీలు మద్దతులు తెలిపినప్పటికి అనేక చోట్ల ఒక్క ఓటు తేడాతో జయాలు.. అపజయాలు అభ్యర్థులు చవిచూసారు. ఆ ఒక్క ఓటుతో ప్రత్యర్థుల రాజకీయ జీవితాలు తలకిందులైన సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో గురువారం జరిగిన మొదటి విడుత పంచాయితీ ఎన్నికలలో రెండు గ్రామాల సర్పంచులను ఆ ఒక్క ఓటు రాజ్యాధికారిన్ని శాసించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే మండలంలోని శంభునిపల్లి గ్రామంలో 1359 ఓట్లు ఉండగా, 1113ఓట్లు పోలైయ్యాయి. అందులో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి గువ్వాడ లక్ష్మికి 368 ఓట్లు రాగా, అమె సమీప బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థి అర్వపల్లి మంజులకు 367 ఓట్లు రావడంతో ఈ గ్రామపంచాయితీలో అయ్యో పాపం ఆ ఒక్క ఓటు.. లక్ష్మికి విజయం చేకూర్చగా, మంజులకు అపజయాన్ని మూటకట్టడంతో శంబునిపల్లి గ్రామంలోని ప్రజలు అయ్యో పాపం ఆ ఒక్క ఓటు అంటూ నిట్టూర్పులు తీస్తున్నారు. మండలంలోని శనిగరం గ్రామంలో గురువారం జరిగిన పంచాయితీ ఎన్నికలలో ఆ గ్రామంలో 3380 ఓట్లు ఉండగా, 2877 ఓట్లు పోలైయ్యాయి. గ్రామంలో బిజెపి పార్టీ బలపర్చిన కొత్తపల్లి రాజు అభ్యర్థికి 1153 ఓట్లు రాగా, ఆయన సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి మాదాజి సంపత్‌కు 1152 ఓట్లు వచ్చాయి. దీనితో శనిగరం గ్రామంలో ఆ ఒకే ఒక్క ఓటుతో బిజెపి అభ్యర్థి సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నాడు. దీనితో కమలాపూర్ మండంలోని శంభునిపల్లి, శనిగరం గ్రామాలతో పాటు హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల పరిధిలో అయ్యోపాపం.. ఆ ఒక్క ఓటు ఇద్దరు అభ్యర్థులను విజేతలుగా నిలబెట్టగా, మిగిత ఇద్దరు ప్రత్యర్థులకు అపజయాన్ని ప్రకటించడంతో సర్వత్ర నియోజకవర్గంలో ఈ సంఘటన చర్చానియాంశంగా మారింది. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విఉవ ఎంత గొప్పదో అంటూ చర్చోపచర్చలు జరుపుతూ ఈ నెల17న నియోజకవర్గంలో మరో నాలుగు మంగలాల పరిధలో జరుగనున్న పంచాయితీ ఎన్నికల పోరులో ఆ ఒక్క ఓటు విలువ ఎంటో శుక్రవారం హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో ఎన్నికల్లో పోటి చేస్తున్న అభ్యర్థులు ఓటర్లతో చెప్పుకుంటూ ఒక్కొక్క ఓటును గ్రామాలలో అభ్యర్థులు ఒడిసిపట్టుకుంటున్నారు. చూసారా..? రాజకీయాలలో అభ్యర్థుల తలరాతలు రాసేది ఇక్కడ ఓటర్ దేవుళ్లే.. పైవాడు జీవిత తలరాతలను రాసిన ఓటర్ దేవుళ్ల ఎన్నికలలో పాల్గొంటున్న తలరాతాలను ఆ ఒక్క ఓటుతోనే శిల్పిలాగా చెక్కుతున్నారు. ఓటుకు ఓటే ఆసరా.. అంటూ రేయింబగళ్లు పోటిలో ఉన్న అభ్యర్థులు గ్రామాలలో చల్లటి ఈదురుగాలులు వీస్తున్న లెక్కచేయకుండా రాజకీయ రణరంగంలో దూసుకుపోతున్నారు. అయ్యోపాపం ఆ ఒక్క ఓటు పరిస్థితతి మరెవ్వరికి రాకూడదని, భగవంతున్ని స్మరించుకుంటున్నారు. మేమేమి చేసాం పాపం.. మమ్మల్ని ఎందుకు వరించలేదు విజయం అంటూ ఓటమి పాలైన నేతలు ఆత్మవలోకనంలో మునిగితేలుతున్నారు.

# సింగరేణిని ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలి

**-అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలి**

**-కార్పొరేట్ (ఆర్ అండ్ డి) జీఎం సిహెచ్.వెంకట రమణ**

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:




కలిసికట్టుగా పని చేస్తూ సింగరేణిని ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని కార్పొరేట్ (ఆర్ అండ్ డి) జీఎం, రక్షణ కమిటీ కన్వీనర్ సిహెచ్.వెంకట రమణ, ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర రావులు అన్నారు. సింగరేణి స్థాయి 56వ వార్షిక భద్రతా పక్షోత్స వాల సందర్భంగా ఆర్జీ 3లోని ఓసిపి 1లో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ సిహెచ్.వెంకట రమణ సభ్యులు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ద వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వార్షిక భద్రతా పక్షోత్స వాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రదానం చేశారు. తదనంతరం గనిలోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, గడ్డం తిరుపతి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ రావుల పాపయ్య, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్, తనిఖీ బృందం సభ్యులు కె.వెంకటేశ్వర రెడ్డి, ఎస్.ప్రవీణ్ కుమార్, ఎస్.నర్సింగ రావు, ఏ.భాస్కర్ రావు, డాక్టర్ మహిపాల్, యం.సాంబయ్య, టి.సత్య కిరణ్, బి.వెంకట్రామ్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్.టీ.శ్రీనివాసరావు**

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రజలు మెరుగైన వైద్య సహాయం కోసం ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ.శ్రీనివాసరావు అన్నారు.సార్వత్రిక వైద్య రక్షణ దినోత్స వాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖని అదనపు జిల్లా న్యాయస్థానం లో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అందరికీ వర్తించే ఆరోగ్య రక్షణ, అంటే పేద, ధనిక, గ్రామీణ, పట్టణ తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించడం మనతో పాటు ప్రభుత్వాల విధి అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సేవలు మెరుగుపరచాలని కోరుతూ జరుపుకునే రోజుఇది అని అన్నారు.

## నృసింహాలయంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. మంత్రి మొదటగా ఆలయంలోకి రాగానే అర్చకులు, అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని ఆయనకు పంపిణీ చేశారు. దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచులు గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

◆ **ఎమ్మెల్యే విజయ రమణారావు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:




సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారుమండల కేంద్రంలోని కే.జి.ఎన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం మండలంలో 24 గ్రామ పంచాయతీలకు మొదటి విడత ఎన్నికలు జరగగా అందులో 19 మంది కాంగ్రెస్ నాయకులు సర్పంచులుగా విజయంసాధించగా సర్పంచులతో పాటు వార్డు మెంబర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమొదటి విడత స్థానిక ఎన్నికల్లో నూతనంగా విజయంసాధించిన సర్పంచులు గ్రామములో వీధిలైట్లు, శానిటేషన్, గ్రామస్తులకు త్రాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గెలిచిన 19 మంది కాంగ్రెస్ సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సర్పంచుల గెలుపు వెనుక పార్టీ నాయకులు కార్యకర్తల సమిష్టి కృషి మరువలేనిది అన్నారు. రెండవసారి సర్పంచులుగా గెలిచిన వాళ్లను ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను సర్పంచులు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకుపోవాలి అదేవిధంగా సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామస్తుల మన్నలను పొందాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేణ సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.